తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల
పెద్దపల్లి | జగిత్యాల
కామారెడ్డి
ఆదివారం
11 అక్టోబర్ 2026
పేజీలు : 8
Follow :

# క్రీడా రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- పెద్ద మొత్తంలో నిధుల కేటాయింపు
- చికితను ఆదర్శంగా తీసుకోవాలి
- రెండు గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రానికి వన్నె తెచ్చింది
- సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



సుల్తానాబాద్,అక్టోబర్ 10(జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి క్రీడా రంగానికి పెద్ద పీట వేస్తూ భారీ నిధులు కేటాయించి క్రీడారంగాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో, సామాజిక సేవకులు ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి నియోజకవర్గ,స్థాయి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు సీజన్, 2 నిర్వహిస్తుండగా, ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం క్రికెట్ పోటీలను టా స్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, చికితను ఆదర్శంగా తీసుకొని క్రీడాకారులు ముందుకెళ్లాలని సూచించారు. చికిత రెండు గోల్డ్ మెడలు సాధించి రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారని, గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగి, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి చికిత దేశానికే ఆదర్శంగా నిలిచారని స్పష్టం చేశారు.క్రీడలను ప్రోత్సహించేందుకు యువనేత బకం సాయికిరణ్ యాదవ్ సుల్తానాబాద్ ప్రీమియం లీగ్ను నిర్వహించడం అభినందించదగ్గ విషయం అన్నారు. యువత చెడు మార్గంలో నడవకుండా ఉండేందుకు క్రికెట్ పోటీలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. సుల్తానాబాద్ క్రీడా రంగానికి పుట్టినిల్లని, యువత గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని సూచించారు. గెలుపు కోసం నిరంతరం చేయాలని పిలుపునిచ్చారు. కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్, మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు యువత ను ప్రోత్సహించేందుకు సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నాయని, పెద్దపల్లి నియోజకవర్గ స్థాయిలో పది టీములు నమోదు చేసుకొని, క్రికెట్ పోటీలో పాల్గొంటున్నారని తెలిపారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు సాయికిరణ్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి విజయ రమణారావుతోపాటు ప్రజాప్రతినిధులందరినీ సాయి కిరణ్ యాదవ్ శా లువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు బిరుదు రాధాకృష్ణ, నూగిళ్ల మల్లయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ అంతటి పుష్పలత, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్,సింగిలివిండో చైర్మన్ సామ రాజేశ్వర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్ రావు, ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్,కాట్నపల్లి సర్పంచ్ ఓగు ల పూజ రాజేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, కౌన్సిలర్లు తొర్రి కొండ ప్రభాకర్, సిద్ద తిరుపతి,చింతల రాజు,గాదాసు మంజుల రవీందర్,గరిగె శోభారాణి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు శుభవార్త

- శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు డి 86, డి 83 మెయిన్ కెనాల్ ద్వారా నీటి విడుదల
- పంటలను ఎండిపోనివ్వం
- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు..



పెద్దపల్లి,అక్టోబర్ 10(జనంసాక్షి) : ప్రస్తుత వర్షాకాలం పంటలకు గాను శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి నీటిని ఈరోజు శనివారం నిజామబాద్ జిల్లా పోచంపాడు వద్ద విడుదల చేయడం జరిగింది. రేవెల్లి డిస్ట్రిబ్యూటరీ నుండి డి- 86,డి- 83 మెయిన్ కెనాల్ ల ద్వారా పెద్దపల్లి నియోజకవర్గంలోని పంటలకు సోమవారం వరకు శ్రీరామ్ సాగర్ నీరు అందుతుందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలినోవ ప్రభావంతో సాగునీరు సమస్య ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో పంటలను ఎలాగైనా కాపాడాలనే దృఢ నిశ్చయంతో ప్రాజెక్టు ద్వారా నీటి విడుదలకు కృషి చేయడం జరిగిందని చెప్పారు. పంటలు చేతికి వచ్చేవరకు తమ ప్రయత్నాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పొదుపుగా సాగునీటిని వాడుకోవాలని కోరారు. నీటి విడుదలకు సహకరించిన భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు విజయ రమణారావు కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా వ్యాసరచన,
# లఘు చిత్రాలు, ఫోటోగ్రఫీ పోటీలు

- విద్యార్థులు, యువత, పోలీసు సిబ్బంది ప్రతిభను చాటాలి
- పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పిలుపు



కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 10 (జనంసాక్షి): అక్టోబర్ 21న నిర్వహించనున్న పోలీస్ ఫ్లాగ్ డే?2026ను పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, లఘు చిత్రాలు, ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ పోటీల్లో విద్యార్థులు, యువత, పోలీసు సిబ్బంది ఉత్సాహం గా పాల్గొని తమ ప్రతిభను చాటాలని ఆయన పిలుపునిచ్చారు. పోలీసుల త్యాగాలు, విధి నిర్వహణలో అందిస్తున్న సేవలు, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్రపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.వ్యాసరచన పోటీలు12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు తెలుగు, ఉర్దూ, ఆంగ్ల భాషల్లో పోలీస్ స్టేషన్ స్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించ నున్నారు. సైబర్ నేరాల నివారణలో పోలీసులు, పౌరుల పాత్ర, మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై పోటీలు ఉంటాయి. మూడు నిమిషాల నిడివితో లఘు చిత్రాలుపోలీసుల సేవలు, త్యాగాలు, ప్రజా భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేలా తెలుగు, ఉర్దూ లేదా ఆంగ్ల భాషల్లో గరిష్ఠంగా మూడు నిమిషాల నిడివి గల లఘు చిత్రాలను రూపొందించవచ్చు. యూనిట్ స్థాయిలో ఎంపికైన ఉత్తమ మూడు లఘు చిత్రాలను రాష్ట్రస్థాయి పరిశీలనకు పంపిస్తారు. విజేతలకు ప్రతిభా ధ్రువపత్రాలు అందజేస్తారు. యూనిట్ స్థాయిలో ఎంపికైన ఉత్తమ ఫోటోలను రాష్ట్రస్థాయి పరిశీలనకు పంపించి, ఎంపికైన ఫోటోగ్రాఫర్లకు ప్రతిభా ధ్రువపత్రాలు అందజేస్తారు.ఈ నెల 20లోగా ఎంట్రీలు పంపాలిలఘు చిత్రాలు, ఫోటోగ్రఫీ పోటీల్లో పాల్గొనేవారు తమ ఎంట్రీలను సంబంధిత పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ల ద్వారా ఈ నెల 20వ తేదీలోగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఎంపికైన ఎంట్రీలను రాష్ట్రస్థాయి పరిశీలనకు పంపడంతో పాటు, అక్టోబర్ 30, 2026లోగా సంబంధిత పోలీస్ పోర్టల్లో అప్లోడ్ చేయనున్నారు.విద్యార్థులు, యువత, ఫోటోగ్రఫీపై ఆసక్తి ఉన్నవారు, పోలీసు సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ గౌష్ ఆలం కోరారు. సృజనాత్మకతతో సామాజిక అవగాహన కల్పించే సందేశాలను అందిస్తూ పోటీల్లో ప్రతిభ కనబరచాలని పిలుపునిచ్చారు.

## కరీంనగర్ కార్పొరేషన్
# కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

- అంబేద్కర్ కల్పించినటువంటి ఓటు హక్కును ఎన్డీఏ కూటమి దొంగిలిస్తూ, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుంది
- చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి
- కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 10 (జనంసాక్షి) : వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ... దేశంలో ఓట్ల దొంగతనాలు, సీట్ల దొంగతనాలు జరుగుతుంటే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించినటువంటి ఓటు హక్కును ఎన్.డి.ఏ. కూటమి దొంగతనం చేస్తూ, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుంటే, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ మోడీకి వంత పాడుతున్నాడని, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపి, ధర్నా చేస్తుంటే అక్రమంగా, దౌర్జన్యంగా లాఠీచార్జి చేసి, అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ, శనివారం రోజు ఇందిరా చౌక్ లో నిరసన తెలపడం జరిగింది. ఆనాడు భారతదేశాన్ని దోచుకోవడానికి ఈస్ట్ ఇండియా కంపెనీ బయలు దేరితే, ఈనాడు ఎన్డీఏ కూటమి దేశాన్ని దోచుకునే కార్యక్రమంలో భాగంగా ఓట్లు, సీట్లు దొంగతనం చేస్తూ, ప్రజల హక్కులను కాలరాస్తూ, నటువంటి ఎన్డీఏ కూటమి దిగిపోవాలని, సి.ఇ.సి జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని, వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతరం దీక్షలో కూర్చున్న



## సంప్రదాయాల పరిమళం.. కామధేను కళాశాలలో బతుకమ్మ సంబరాలు



**సిరికొండ అక్టోబర్ 10(జనం సాక్షి ):** సిరికొండ మండల కేంద్రంలోని కామధేను జూనియర్ కళాశాలలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి కళాశాల ప్రాంగణంలో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను ఈ వేడుకలు చాటిచెప్పాయి. అనంతరం బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో గ్రామ సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పుష్పాల లక్ష్మీ నర్సయ్యతో పాటు అధ్యాపకులు శ్రీ వాణి, అఖిల, రుచిత, లత, ప్రశాంత్, నరేందర్, సందీప్, గజానంద్ తదితరులు పాల్గొన్నారు.

## గునుగు పువ్వు బూరుగుపల్లి



**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 10 (జనంసాక్షి):** బతుకమ్మ పండుగ అంటే ముందుగా గుర్తుకు వచ్చేది గునుగు పువ్వు. గతంలో ప్రతి గ్రామాలలో గునుగు పువ్వు విరివిగా దొరికేది. కానీ ప్రస్తుతం పంట భూములలో గడ్డి మందులు పిచికారి చేయడంతో కరువైపోయింది. ప్రతి సంవత్సరం మాదిరిగానే బూరుగుపల్లి శివారుతో పాటు సమీప గ్రామాల శివారులలో గునుగు పువ్వు విరివిగా కాసింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచే కాకుండా పిట్లం, నిజాంసాగర్, బిచ్కుంద, పలు మండలాల నుంచి గునుగు పువ్వు కోసం బూరుగుపల్లికి వచ్చి తీసుకెళ్తున్నారు.

## రెడ్‌క్రాస్ సభ్యుడు జగన్మోహన్ గౌడ్‌కు రోటరీ క్లబ్ ఘన సన్మానం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 జనం సాక్షి:**ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నిజామాబాద్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన న్యాయవాది మల్లెపూల జగన్మోహన్ గౌడ్‌ను నిజామాబాద్ రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ సభ్యులు ఘనంగా సన్మానించారు. నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రైవేట్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జగన్మోహన్ గౌడ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ అధ్యక్షుడు పాదాల సత్తయ్య మాట్లాడుతూ, రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా జిల్లా వ్యాప్తంగా ప్రజలకు రక్తదాన సేవలు, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలు మరింత చేరువయ్యేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో రెడ్‌క్రాస్ సొసైటీ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ చేపట్టే సేవా కార్యక్రమాలకు రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ తరపున కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ అధ్యక్షుడు పాదాల సత్తయ్య, కార్యదర్శి తాటిపాముల రాంప్రసాద్, కోశాధికారి అల్లాడి నాగరాజు, రోటరీ సభ్యులు రంజిత్ సింగ్, కృష్ణారెడ్డి, విజయ్ కుమార్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ స్టేడియంలో మళ్లీ దసరా ఉత్సవాలు

### కోటి రూపాయలతో ఫ్లడ్‌లైట్ల ఏర్పాటు.. ఆకట్టుకునేలా లేజర్ షో, రావణ దహనం

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (జనం సాక్షి)**కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో మళ్లీ దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ వెల్లడించారు. షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఏడాది దసరా వేడుకలను పునఃప్రారంభించి, ఆకట్టుకునేలా లేజర్ షో, రావణ దహనం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో స్టేడియంలో క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కోటి రూపాయల వ్యయంతో ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేయనున్నారు. శనివారం ఇందిరాగాంధీ స్టేడియంలో ఫ్లడ్‌లైట్ల ఏర్పాటు పనులకు మహమ్మద్ అలీ షబ్బీర్ శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ దసరా ఉత్సవాల పునఃప్రారంభం, స్టేడియం అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కరోనా కారణంగా నిలిచిపోయిన ఉత్సవాలు పునఃప్రారంభంషబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేవారమని షబ్బీర్ అలీ గుర్తుచేశారు. ఈ వేడుకల్లో భాగంగా రావణ దహనం, లేజర్ షో వంటి ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసేవారమని తెలిపారు. కరోనా మహమ్మారి కారణంగా ఉత్సవాలకు విరామం ఏర్పడిందని, ఈ ఏడాది నుంచి మళ్లీ వేడుకలను ప్రారంభించి ప్రజలకు పండుగ ఆనందాన్ని అందించేందుకు నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

కామారెడ్డి పట్టణ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది ప్రత్యేక ఆకర్షణగా లేజర్ షోను నిర్వహించడంతోపాటు సంప్రదాయబద్ధంగా రావణ దహనం కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. 1990లో ప్రారంభమైన దసరా ఉత్సవాల ప్రస్థానం కామారెడ్డిలో దసరా ఉత్సవాలకు సుదీర్ఘ చరిత్ర ఉందని షబ్బీర్ అలీ వివరించారు. 1990లో తొలిసారిగా మల్లన్నగుట్ట వద్ద రావణ దహనం, లేజర్ షోతో ఉత్సవాలను ప్రారంభించినట్లు తెలిపారు. స్టేడియం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూనే, కామారెడ్డి పట్టణంలో సాంస్కృతిక, సంప్రదాయ వేడుకలకు మరింత ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు. దసరా ఉత్సవాల పునఃప్రారంభం, స్టేడియంలో ఆధునిక సౌకర్యాల కల్పనతో పట్టణ ప్రజలకు వినోదంతోపాటు క్రీడాకారులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మాజీ డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, కౌన్సిలర్లు అన్వార్, షేరు, సత్యం, సిద్ధిక్, అంజాద్, యూనుస్, చిట్టిబాబు, గంగాధర్, లోలం శ్రీనివాస్, లక్ష్మణ్, మన్సూర్, గేరిగంటి స్వప్న, పిట్ల వేణు, ఏజాజ్, గూడెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణ అధ్యక్షుడు సందీప్, రాజగౌడ్, భూమని బాలరాజు, అనుమాల రాము కుమార్, ఇంద్రకరణ్ రెడ్డి, అశోక్ రెడ్డి, పండ్ల రాజు, కన్నయ్య, నరేందర్ రెడ్డి, గౌనె శ్రీనివాస్, ముబషీర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## వృత్తి విద్యతోనే ఉపాధి అవకాశాలు.. విద్యార్థులకు దసరా ఇంటర్న్‌షిప్



**సిరికొండ అక్టోబర్ 10(జనం సాక్షి ):** విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించి, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో వృత్తి విద్యా విభాగాల ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పది రోజుల దసరా ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అగ్రికల్చర్, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ విభాగాల విద్యార్థులు ఆయా రంగాల్లో క్షేత్రస్థాయి అనుభవాన్ని పొందుతున్నారు. అగ్రికల్చర్ విభాగం విద్యార్థులు ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి ఎరువుల వినియోగం, వ్యవసాయ ఉత్పత్తులు, రైతులకు అందించే సేవలు, వ్యవసాయ రంగంలో ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాల గురించి తెలుసుకుంటున్నారు. మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ విభాగం విద్యార్థులు స్థానిక ఫ్రెండ్స్ ఫోటో స్టూడియోను సందర్శించి ఫోటోగ్రఫీ, కెమెరా వినియోగం, లైటింగ్ పద్ధతులు, ఫోటో ఎడిటింగ్, డిజిటల్ మీడియా సాంకేతికతలు, స్టూడియో నిర్వహణ వంటి అంశాల్లో ప్రాయోగిక పరిజ్ఞానాన్ని పొందుతున్నారు. ఈ కార్యక్రమాలను పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. వృత్తి విద్య ద్వారా పుస్తక పరిజ్ఞానంతో పాటు క్షేత్రస్థాయి అనుభవాన్ని పొందడం భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, ఇంటర్న్‌షిప్ ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగ, స్వయం ఉపాధి రంగాల్లో స్థిరపడేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో అగ్రికల్చర్ అధ్యాపకుడు జాడి సాయి వినయ్, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ అధ్యాపకురాలు ఆసం ఓమ్ని శ్రీ నయని, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ప్రొప్రైటర్ నీరటి ప్రశాంత్, ఫ్రెండ్స్ ఫోటో స్టూడియో ప్రొప్రైటర్ దర్శనం రంజిత్, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## కామారెడ్డి, మెదక్ జిల్లాలో వరుస ట్రాన్స్ ఫార్మర్ చోరీలకు పాల్పడిన ముఠాలో కీలక నిందితుల పట్టివేత

### విచారణలో 54 ట్రాన్స్ ఫార్మర్ చోరీ కేసులో ప్రమేయం ఉన్నట్లు వెల్లడి

### ట్రాన్స్‌ఫార్మర్ చోరీ ముఠాలో మరో నిందితుడి అరెస్ట్

### నిందితుడి నుంచి చోరీ పరికరాలు, నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనం స్వాధీనం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిఅక్టోబర్ 10 (జనం సాక్షి)** కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ కాయిల్స్‌ను చోరీ చేస్తూ వరుస నేరాలకు పాల్పడుతున్న అంతర్‌జిల్లా ముఠాకు చెందిన మరో నిందితుడిని భిక్నూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ముఠాలో కీలక నిందితుడిగా భావిస్తున్న తక్ షంషేర్ సింగ్‌ను శనివారం మరో చోరీకి పాల్పడేందుకు రెక్కీ నిర్వహిస్తున్న సమయంలో పట్టుకున్నట్లు కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్ వెల్లడించారు. పోలీసుల విచారణలో నిందితుడు 54 ట్రాన్స్‌ఫార్మర్ చోరీ కేసుల్లో తన ప్రమేయం ఉన్నట్లు వెల్లడించినట్లు తెలిపారు. గతంలో ముగ్గురి అరెస్ట్.. తాజాగా మరో నిందితుడి పట్టివేతభిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నంబర్ 340/2026 కేసు దర్యాప్తులో భాగంగా గతంలో బల్జీత్ సింగ్ చతుర్ సింగ్ తక్, రూప్ సింగ్ చతుర్ సింగ్ తక్, లఖన్ చతుర్ సింగ్ తక్‌లను పోలీసులు అరెస్ట్ చేసి, సెప్టెంబర్ 11న కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఇదే కేసులో మరో నిందితుడైన తక్ షంషేర్ సింగ్ అప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. అతడి కోసం గాలింపు చేపట్టిన పోలీసులు, తాజాగా భిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరో నేరానికి పాల్పడేందుకు రెక్కీ నిర్వహిస్తుండగా పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్ పర్యవేక్షణలో భిక్నూర్ సీఐ జె. నరేష్, ఎస్‌హెచ్‌ఓ ఎస్. అనిల్ ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ క్రైమ్ పార్టీకి చెందిన ఏఎస్ఐ వెంకట్రావు, కానిస్టేబుళ్లు బాలకృష్ణ, శ్రీకాంత్, కిషన్ గౌడ్, శేఖర్ ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.

# గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారి సేవలు మరువలేనివి

### సాయి దివ్యాంగుల విద్యార్థుల ఆశ్రమం నిర్వాహకులు సూత్రపు బుచ్చిరాములు




**జమ్మికుంట, అక్టోబర్ 10 (జనం సాక్షి):**హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు జమ్మికుంట మండల కేంద్రంలోని సాయి దివ్యాంగుల విద్యార్థుల ఆశ్రమం నందు ట్రస్టు నిర్వాహకులు సామాజిక కార్యకర్త,డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ 50 కిలోల బియ్యాన్ని శనివారం దివాంగుల ఆశ్రమం నిర్వాహకులు బుచ్చి రాములుకు అందజేశారు.అదేవిధంగా బాల్యమిత్రుడు ఇనుగాల ప్రసాద్ రిటైర్డ్ టీచర్ పప్పు,ఆలుగడ్డలు,ఉల్లిగడ్డలు అందజేశారు.ఈ సందర్భంగా దివ్యాంగుల ఆశ్రమము నిర్వాహకులు సూత్రపు బుచ్చి రాములు మాట్లాడుతూ గతంలో కూడా గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు చాలా సార్లు ఆశ్రమాన్ని సందర్శించి ఆశ్రమంలోని విద్యార్థులకు దుప్పట్లు,బ్లాంకెట్స్, టవల్స్,బియ్యము అందజేశారని తెలిపారు. అలాగే గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ నిర్వాహకులు ప్రతినిత్యం సమాజంలో చేస్తున్నటువంటి సేవలను వెలగట్టలేమని తెలుపుతూ,తరచుగా మా ఆశ్రమాన్ని సందర్శించి అమూల్యమైన సలహాలు,సూచనలు ఇవ్వాలని ఆశ్రమము అభివృద్ధిలో పాలుపంచుకోవాలని తెలిపారు. అనంతరం ఆశ్రమానికి 50 కిలోల బియ్యం అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇనగాల ప్రసాద్ రిటైర్డ్ టీచర్,ఆశ్రమం సిబ్బంది,దివ్యాంగ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట మండలవ్యాప్తంగా ఘనంగా బతుకమ్మ సంబరాలు



**గంభీరావుపేట, అక్టోబర్ 10 (జనం సాక్షి):**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలవ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. బతుకమ్మ పండుగలో తొలిరోజైన ఎంగిలిపూల బతుకమ్మను పురస్కరించుకొని మహిళలు, ఆడపడుచులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, భక్తిశ్రద్ధలతో వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామగ్రామాన పండుగ సందడి నెలకొనగా, పల్లెలన్నీ బతుకమ్మ పాటలు, ఆటలతో కళకళలాడాయి.ప్రకృతి ఒడిలో విరబూసే తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో బతుకమ్మలను పేర్చడం ఈ పండుగ ప్రత్యేకత. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని చాటిచెప్పారు. తరతరాలుగా వస్తున్న ఆచారాలను కొనసాగిస్తూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కలిసి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.పూలను పూజగా, ప్రకృతిని దైవంగా భావించే అపురూపమైన పండుగ బతుకమ్మ. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతితో మానవుడికున్న అనుబంధానికి బతుకమ్మ వేడుకలు అద్దం పడతాయి. కేవలం పూల పండుగగానే కాకుండా తెలంగాణ అస్తిత్వాన్ని, మహిళల సాంస్కృతిక చైతన్యాన్ని ప్రతిబింబించే పండుగగా బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉంది.'బతుకమ్మ అంటే పూలను పేర్చడం మాత్రమే కాదు.. మన సంస్కృతిని కాపాడుకోవడం, ప్రకృతిని ఆరాధించడం, మన ఆడపడుచుల ఆత్మీయతను తరతరాలకు అందించడం" అనే సందేశాన్ని ఈ వేడుకలు చాటిచెబుతున్నాయి. ఆధునిక జీవనశైలిలోనూ సంప్రదాయాలను పెద్దపీట వేస్తూ బతుకమ్మ సంబరాలను నిర్వహించడం తెలంగాణ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు దోహదపడుతోంది.మండలవ్యాప్తంగా ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా కొనసాగుతున్నాయి.

# ప్రోగ్రెసివ్ మైన్ క్లోజర్ వెరిఫికేషన్ పూర్తి

### పర్యావరణ పరిరక్షణ చర్యలపై థర్డ్ పార్టీ సంతృప్తి



**యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి),అక్టోబర్ 10:**సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రామగుండం ఏరియా–2 పరిధిలోని వకీల్‌పల్లి గనిలో నూతన ఆర్జీ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించి ప్రోగ్రెసివ్ మైన్ క్లోజర్ కార్యకలాపాల పరిశీలనలో భాగంగా నిర్వహించిన థర్డ్ పార్టీ వెరిఫికేషన్ శనివారం విజయవంతంగా పూర్తయింది.కోల్ మైన్ క్లోజర్ నిబంధనల ప్రకారం గని మూసివేత సమయంలో పర్యావరణ పునరుద్ధరణకు కేటాయించిన ఎస్క్రో నిధులను ఉపసంహరించుకునేందుకు స్వతంత్ర సంస్థ ద్వారా వెరిఫికేషన్ నిర్వహించడం తప్పనిసరి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ఐఐఈఎస్‌టీ, షిబ్‌పూర్‌కు చెందిన ప్రొఫెసర్ గంగోపాధ్యాయను థర్డ్ పార్టీ అబ్జర్వర్‌గా నియమించారు. ఆయన శనివారం గనిని సందర్శించి అక్కడ చేపట్టిన మైన్ క్లోజర్ కార్యకలాపాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా గని పరిధిలో గాలి నాణ్యత నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, నీటి నాణ్యత నిర్వహణ, మైనింగ్ కారణంగా ప్రభావితమైన భూముల పునరుద్ధరణ, విస్తృతంగా చేపట్టిన హరితహారం మొక్కల పెంపకం కార్యక్రమాలను పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణకు సింగరేణి తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు.అలాగే మైన్ క్లోజర్‌లో భాగంగా సుస్థిర అభివృద్ధి కార్యక్రమాల కింద స్థానిక యువతకు అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. గని పరిసరాల్లో పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు చేపడుతున్న చర్యలపై ప్రొఫెసర్ గంగోపాధ్యాయ సంతృప్తి వ్యక్తం చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ వెరిఫికేషన్ కార్యక్రమంలో గని ఏజెంట్ విజయ్ కుమార్, మేనేజర్ మల్లేశం, ఏరియా పర్యావరణ అధికారి వేణుకుమార్, కార్పొరేట్ పర్యావరణ అధికారులు వి. తిరుపతి, టి. శంకర్, ప్రాజెక్ట్ ప్లానింగ్ విభాగానికి చెందిన రవీంద్రనాథ్, వెంటిలేషన్ అధికారి తదితరులు పాల్గొన్నారు. గనిలో చేపట్టిన క్లోజర్ కార్యకలాపాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలకు సంబంధించిన వివరాలను ప్రొఫెసర్‌కు వివరించారు.

## గ్రామసభలో రూరల్ సీఐ నాగేశ్వరరావు



**ముస్తాబాద్ అక్టోబర్ 09 (జనం సాక్షి)** ముస్తాబాద్ తెర్లు మద్ది గ్రామంలో గ్రామ సర్పంచ్ బైతీ దుర్గ నవీన్, ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో సిరిసిల్ల రూరల్ సిఐ నాగేశ్వరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ టిప్ లైన్ కేసుల గురించి గ్రామస్తులకు వివరించారు. సైబర్ క్రైమ్, నేరాల గురించి రోడ్డు భద్రత నియమాల గురించి మైనర్ డ్రైవింగ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.తెర్లుమద్ది గ్రామంలో ప్రతి షాప్ ముందు, దేవాలయ ముందు ప్రతి ఇంటి ముందు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగలను గుర్తుపట్టొచ్చు క్రైమ్ లో జరగకుండా ప్రజలు ఉంటారు. ఎవరన్నా గుర్తుతెలియని వ్యక్తులు గ్రామాలలో తిరుగుతుంటే పోలీసులకు సమాచారం అందించాలి. చదువుకునే విద్యార్థులు ఫోన్ కు దూరంగా ఉంటే విద్యావంతులు అవుతారు. లేకుంటే బుద్ధిహీనులవుతారు అది మీ చేతుల్లోనే ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జ్యోతి, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రముఖ సినీ నిర్మాతలను కలిసిన రెడ్ క్రాస్ సొసైటీ ఎంసీ మెంబర్ నరాల సుధాకర్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 జనం సాక్షి:** నిజామాబాద్ రెడ్ క్రాస్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నరాల సుధాకర్, హైదరాబాద్‌లో టాలీవుడ్ ప్రముఖ నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్ రెడ్డి లను కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారి నుంచి ప్రత్యేకంగా ఆశీస్సులు తీసుకున్నారు.తమను కుటుంబ సభ్యులుగా భావిస్తున్న దిల్ రాజు, శిరీష్ రెడ్డిల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని నరాల సుధాకర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. నరాల సుధాకర్ విజయం పట్ల దిల్ రాజు, శిరీష్ రెడ్డిలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను ఘనంగా అభినందించారు. రాబోయే రోజుల్లో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నరాల సుధాకర్ మాట్లాడుతూ మరింత ఉత్సాహంతో, సేవాభావంతో రక్తదాన కార్యక్రమాల్లో మరియు ప్రజా సంక్షేమ సేవలలో చురుగ్గా పాల్గొంటానని స్పష్టం చేశారు.

# విధుల్లో విషాదం. గుండెపోటుతో మున్సిపల్ కార్మికుడు మృతి

### ఆకస్మిక ఫిట్స్ రావడంతో కుప్పకూలిన భూమయ్య



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 జనం సాక్షి :** నగరంలో శనివారం తీవ్ర విషాదం చోటు చేసుకుంది. విధుల్లో ఉన్న ఒక మున్సిపల్ కార్మికుడు గుండెపోటు కారణంగా ప్రాణాలు కోల్పోయాడు. ఈ అకస్మిక ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది.నగరపాలక సంస్థలో అవుట్‌సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న భూమయ్య అనే కార్మికుడు, డివిజన్ నంబర్ 57 పరిధిలో టాటా ఏస్ లోడర్‌గా సేవలు అందిస్తున్నాడు. అయితే శనివారం విధుల్లో ఉండగా ఆయనకు ఒక్కసారిగా ఆకస్మికంగా ఫిట్స్ రావడంతో అక్కడికక్కడే కింద పడిపోయాడు.సహచర సిబ్బంది అప్రమత్తమై వెంటనే స్పందించడంతో పాటు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ జీవన్ మరియు తోటి సిబ్బంది కలిసి ఆయనను చికిత్స నిమిత్తం నగరంలోని జీజీహెచ్ (సర్వజనాసుపత్రి)కి అత్యవసరంగా తరలించారు.అక్కడ భూమయ్యను పరీక్షించిన వైద్యులు. ఆయనకు ముందుగా ఫిట్స్ రావడం, ఆ తర్వాత గుండెపోటు సంభవించడం వల్లే మృతి చెందినట్లు అధికారికంగా ధృవీకరించారు. విధి నిర్వహణలో ఉంటూ ఇలా అకస్మాత్తుగా మృత్యువాత పడటంతో మున్సిపాలిటీ కార్యాలయంలో, తోటి కార్మికులలో మరియు కుటుంబ సభ్యులలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# 17వ డివిజన్‌లో బతుకమ్మ పాయింట్ల సుందరీకరణకు ప్రత్యేక చర్యలు

### ఆడపడుచులకు ఇబ్బందులు కలగకుండా పండుగ నిర్వహణే లక్ష్యం: కార్పొరేటర్ అనుమ స్వరూప రాములు



**8వ కాలనీ (జనంసాక్షి),అక్టోబర్ 10:** రాబోయే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని రామగుండం నగరంలోని 17వ డివిజన్ పరిధిలో బతుకమ్మ ఆడేందుకు, నిమజ్జనం చేసేందుకు ఏర్పాటు చేసిన పాయింట్ల పరిశుభ్రత, సుందరీకరణ పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు 17వ డివిజన్ కార్పొరేటర్ అనుమ స్వరూప రాములు తెలిపారు. పండుగకు వచ్చే మహిళలు, చిన్నారులు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు 17వ డివిజన్‌లో మెరుగైన సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని కార్పొరేటర్ అనుమ స్వరూప రాములు పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# 46వ వార్డులో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

### ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం

### :ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (జనం సాక్షి)**కామారెడ్డి పట్టణ అభివృద్ధిలో భాగంగా 46వ వార్డులో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం ప్రారంభించారు. స్థానిక కౌన్సిలర్ గేరిగంటి లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ కన్నయ్యతో కలిసి ఆయన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, కామారెడ్డి పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజల రోజువారీ రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా రహదారులను అభివృద్ధి చేయడం అవసరమని పేర్కొన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంతో స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు, వార్డుల్లో మౌలిక వసతులు మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు.పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మాజీ డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, కౌన్సిలర్లు అన్వార్, షేరు, సత్యం, సిద్దిక్, అంజాద్, యూనుస్, చిట్టిబాబు, గంగాధర్, లోలం శ్రీనివాస్, లక్ష్మణ్, మన్సూర్, గేరిగంటి స్వప్న, పిట్ల వేణు, ఏజాజ్, గూడెం శ్రీనివాస్ పాల్గొన్నారు.అలాగే పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, రాజగౌడ్, భూమని బాలరాజు, అనుమాల రాము కుమార్, ఇంద్రకరణ్ రెడ్డి, అశోక్ రెడ్డి, పండ్ల రాజు, పాల్గొన్నారు.

# కామారెడ్డిలో మీనాక్షి హాస్పిటల్ ప్రారంభం

### ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయం

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (జనం సాక్షి)**కామారెడ్డి పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. పట్టణంలోని రామారెడ్డి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మీనాక్షి హాస్పిటల్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం ఎంతో ముఖ్యమన్నారు. పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఆసుపత్రులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. వైద్య రంగంలో సేవాభావంతో పనిచేస్తూ, రోగులకు నాణ్యమైన చికిత్స అందించాలని ఆకాంక్షించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వైద్యులు, ఆసుపత్రుల నిర్వాహకులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కామారెడ్డి పట్టణంలో వైద్య సదుపాయాలు మరింత విస్తరించడం వల్ల స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు పొందే అవకాశం కలుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, మాజీ డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, పండ్ల రాజు, అశోక్ రెడ్డి, చాట్ల రాజేశ్వర్, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# కామారెడ్డి బాలికల కబడ్డీ జట్టు అశ్వారావుపేటకు పయనం

### అశ్వారావుపేటకు బయలుదేరిన కామారెడ్డి బాలికల కబడ్డీ జట్టు

### జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎంపిక కావడమే లక్ష్యం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9 (జనం సాక్షి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో నిర్వహించనున్న కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు కామారెడ్డి జిల్లాకు చెందిన బాలికల కబడ్డీ జట్టు శుక్రవారం బయలుదేరింది. కామారెడ్డి కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్. రాజన్న ఆధ్వర్యంలో 14 మంది క్రీడాకారిణులు కామారెడ్డి కొత్త బస్టాండ్ నుంచి అశ్వారావుపేటకు పయనమయ్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ట్రెజరర్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి జగదీశ్వర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్. నగేష్, లింగంపల్లి గ్రామ సర్పంచ్ రమేష్, సీనియర్ క్రీడాకారులు, కోచ్‌లు గణేష్, గోపి తదితరులు పాల్గొని క్రీడాకారిణులకు శుభాకాంక్షలు తెలిపారు.క్రీడాకారిణులకు దుస్తుల పంపిణీపోటీలకు బయలుదేరే ముందు సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామ సర్పంచ్ రమేష్ క్రీడాకారిణులకు క్రీడా దుస్తులను అందజేశారు. అలాగే, బస్సు ప్రయాణ ఖర్చులను ఎల్ఐసీ చైర్మన్ భాస్కర్, కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్. రాజన్న భరించారు. క్రీడాకారిణులను ప్రోత్సహిస్తూ సహకారం అందించడం పట్ల అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.జాతీయ స్థాయికి ఎంపిక కావడమే లక్ష్యంఅశ్వారావుపేటలో జరిగే ఈ పోటీల్లో రాష్ట్రంలోని 34 జిల్లాలకు చెందిన జట్లు పాల్గొననున్నాయి. వివిధ జిల్లాల జట్లతో తలపడనున్న కామారెడ్డి బాలికల జట్టు మెరుగైన ప్రతిభ కనబరిచి విజయాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పోటీల్లో సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని క్రీడాకారిణులు ఆశిస్తున్నారు.క్రీడాకారిణులు పట్టుదలతో ఆడి కామారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అసోసియేషన్ ప్రతినిధులు ఆకాంక్షించారు. క్రీడల్లో రాణించేందుకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు, 14 మంది బాలికల కబడ్డీ జట్టు సభ్యులు పాల్గొన్నారు.

# దుబాయ్‌లో గణేష్ బిగాల బాజిరెడ్డి గోవర్ధన్‌లకు ఘన స్వాగతం

### బతుకమ్మ సంబరాల్లో పాల్గొనేందుకు దుబాయ్ చేరుకున్న తెలంగాణ ప్రజాప్రతినిధులు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 జనం సాక్షి:**దుబాయ్‌లో ఘనంగా నిర్వహించనున్న బతుకమ్మ సంబరాల్లో పాల్గొనేందుకు వెళ్లిన నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల, మాజీ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ లకు దుబాయ్ విమానాశ్రయంలో ప్రవాస తెలంగాణ వాసులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా విమానాశ్రయంలో వారికి ప్రవాస తెలంగాణ వాసులు సాదర స్వాగతం పలికారు. విదేశాల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్న నేపథ్యంలో తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధుల రాకతో వేడుకలకు ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది.లఈ



బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, బీఆర్ఎస్ పార్టీ ఎన్నారై గ్లోబల్ కో-ఆర్డినేటర్ బిగాల మహేష్ తదితరులు దుబాయ్‌కు చేరుకున్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న లిటిల్ ఫ్లవర్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ షఫీ షేక్

### క్యాన్సర్ బాధితురాలి ఆపరేషన్‌కు ఆర్థిక సహాయం అందజేత



**భీంగల్ అక్టోబర్ 10 జనం సాక్షి:**ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వమని నిరూపించారు బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ డైరెక్టర్ డాక్టర్ షఫీ షేక్. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆపరేషన్ కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బెజ్జోరా గ్రామానికి చెందిన ఎర్రోళ్ల లక్ష్మికి ఆయన ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు అండగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా డాక్టర్ షఫీ షేక్ పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి అందించే చిన్న సహాయం సైతం వారి జీవితాల్లో కొండంత భరోసాను నింపుతుందని అన్నారు. ఎర్రోళ్ల లక్ష్మికి ఆపరేషన్ విజయవంతమై, ఆమె త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇక్బాల్, కార్యదర్శి హరీష్, కోశాధికారి రిజ్వాన్, బెజ్జోరా మాజీ సర్పంచ్ మూడేడ్ల ప్రకాష్ పాల్గొన్నారు. బాధితురాలికి ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ షఫీ షేక్‌ను పలువురు అభినందించారు.ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, సేవా భావంతో సమాజానికి తోడ్పడడం ప్రతి ఒక్కరిలో అలవడాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

# చిరు వ్యాపారి సుధాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**భీంగల్ అక్టోబర్ 10 జనం సాక్షి:**ఇటీవల మృతి చెందిన చిరు వ్యాపారి పొలాస సుధాకర్ కుటుంబానికి లిటిల్ ఫ్లవర్ పాఠశాల యజమాని డాక్టర్ షఫీ ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. సుధాకర్ నివాసానికి వెళ్లిన డాక్టర్ షఫీ, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుని భార్యకు రూ.5 వేల ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్స్ యూనియన్ సభ్యులు శేఖర్, హరీష్, ఇక్బాల్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యల పరిష్కారమే టీబీజీకేఎస్ లక్ష్యం

## ఓసీపీ-3 నూతన పిట్ కమిటీ పరిచయ కార్యక్రమంలో ఐలి శ్రీనివాస్



**యైటింక్లైన్ కాలనీ,అక్టోబర్ 10(జనంసాక్షి):** కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నిరంతరం పనిచేస్తుందని ఆర్జీ-2 ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఓసీపీ-3లో నూతనంగా ఎన్నికైన పిట్ కమిటీ సభ్యులను ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్‌కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుల పేర్లు, పదవులను ఒక్కొక్కరిగా వివరించారు. అనంతరం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, ఐలి శ్రీనివాస్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఐలి శ్రీనివాస్ మాట్లాడుతూ.. సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే టీబీజీకేఎస్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి, మనుగడకు సంఘం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. సంస్థలో కార్మికులకు ఎలాంటి సమస్య ఎదురైనా వారి పక్షాన నిలబడి పోరాడే సంఘం టీబీజీకేఎస్ అని స్పష్టం చేశారు.గతంలో అధికారంలో ఉన్న సమయంలో కార్మికులకు అనేక హక్కులు సాధించడంతోపాటు, బొగ్గు ఉత్పత్తి, లాభాల సాధనలో సింగరేణి సంస్థ పురోగతికి తమ వంతు కృషి చేశామని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పటికీ కార్మికుల గొంతుకగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ప్రాజెక్ట్ స్థాయిలో కార్మికులు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపులో యాజమాన్యానికి సహకరిస్తూనే, కార్మికుల భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతామని చెప్పారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం తమ నాయకత్వానికి సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నాయకులు ఐ. సత్యం, కూర తిరుపతి, బొడ్డు రమేష్, మార్క నరేష్, బేతి రవితేజ, బ్రాంచ్ సెక్రటరీ ముసుకుల అనిల్ రెడ్డి, హరిప్రసాద్, ఓసీపీ-3 ప్రాజెక్ట్ సెక్రటరీ మామిడి తిరుపతి, పిట్ కార్యదర్శులు వెంకటేష్, దాసరి శ్రీనివాస్, బండి చంద్రశేఖర్, కరుణాకర్, రామ్ చరణ్‌తో పాటు నూతన కమిటీ సభ్యులు, సంఘం నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఖని విద్యార్థులు



**గోదావరిఖని, జనంసాక్షి :**రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ అథ్లెటిక్ పోటీలకు గోదావరిఖని, ఎన్ టి పి సి పాఠశాలల విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్--10 బాలుర 200 మీటర్ల పరుగు పందెంలో సెయింట్ క్లైర్ పాఠశాల విద్యార్థి జశ్వంత్, అండర్--10 బాలికల 60 మీటర్ల పరుగు పందెంలో మాతృమందిర్ పాఠశాల విద్యార్థిని ఆదర్శ, అండర్--12 బాలికల 60 మీటర్ల పరుగు పందెంలో శ్రీ సిద్ధార్థ పాఠశాల విద్యార్థిని యజ్ఞశ్రీ పాల్గొననున్నట్లు డైరెక్టర్ విజయనంద్, కోచ్ ఎం. సుధేష్ తెలిపారు.వీరి ఎంపిక పట్ల ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.అక్టోబర్ 4వ తేదీన సుల్తానాబాద్‌లో జరిగిన పెద్దపల్లి జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో వీరు ప్రతిభ కనబరిచినట్లు పెద్దపల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కొమ్ము గట్టయ్య తెలిపారు.

# 25 సంవత్సరాల సేవా ప్రస్థానంలో అన్నదాతలకు ఘన సన్మానం



**అంతర్గాం, జనంసాక్షి :**ఈసాల తక్కళ్లపల్లి గ్రామ రైతులకు బిజెపి రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య-అరుణ్ కుమార్ చేతుల మీదుగా శనివారం ఘనంగా సన్మానించారు.25 సంవత్సరాల సేవా కార్యక్రమంలో భాగంగా ఈసాల తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన రైతులను రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య-అరుణ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామ రైతులకు శాలువాలు కప్పి, వారి కృషిని గౌరవిస్తూ సత్కరించారు. ఎండనక, వాననక కష్టపడి పంటలు పండిస్తూ దేశ ప్రజలందరికీ అన్నం పెడుతున్న రైతన్నల సేవలు వెలకట్టలేనివని ఆమె కొనియాడారు.రైతుల కష్టాన్ని గుర్తించి, వారి సేవలకు తగిన గౌరవం అందించడమే ఈ 25 సంవత్సరాల సేవా ప్రస్థాన లక్ష్యమని, అన్నదాతల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని సోమారపు లావణ్య-అరుణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి శ్రీనివాస్, నాయకులు బాలసాని మల్లేశం ,బరిగెల సంతోష్ ,పిడుగు ప్రశాంత్ ,గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రైతులను సన్మానించడం ద్వారా అన్నదాతల పట్ల తనకున్న గౌరవాన్ని చాటుకున్న సోమారపు లావణ్య-అరుణ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# సంస్థ సాధించిన వాస్తవ లాభాలను ప్రకటించాలి

## వాస్తవ లాభాలపైన 40 శాతం వాటాను చెల్లించాలి

## బిఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం ఏరియా.× సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యాదగిరి సత్తయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరు నెలలు గడిచిన లాభాల వివరాలు వెల్లడించని సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం, వాస్తవ లాభాలు ప్రకటించాలని, వాస్తవ లాభాలపైన 40 శాతం లాభాల వాటాను పంపిణీ చేయుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి 58 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించగా 62.17 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా చేసినారని ఇప్పటివరకు లాభాల ప్రకటన సింగరేణి యాజమాన్యం ప్రకటన చేయకపోవడం కార్మికుల కుటుంబాలలో అశాంతి నెలకొల్పిందని తెలిపినారు, తక్షణమే ప్రకటించి వాస్తవ లాభాలపైన 40 శాతం వాటాను పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి 69 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించగా రూ.6,393 కోట్లు లాభం వచ్చినట్లు ప్రకటించింది, గత ఏడాది సెప్టెంబర్ 29న 34% వాటాగా, రూ.802.4 కోట్ల కార్మికుల ఖాతాలలో జమ చేసినారు.ఈ ఏడాది లాభాల్లో 40% శాతం వాటా పర్మనెంట్ కార్మికులకు, రూ.10వేలు కాంట్రాక్ట్ కార్మికులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేసినారు.2023-24 ఆర్థిక సంవత్సరానికి నూతన గనుల సంస్థ అభివృద్ధి కోసం రూ. 2283 కోట్లు మరియు 2024-25 ఆర్థిక సంవత్సరంలో లాభాల నుండి రూ. 6,393 కోట్లు లాభాలు ప్రకటించిన యాజమాన్యం సుమారు రూ.4,034 కోట్లు నూతన బొగ్గు గనులు సంస్థ అభివృద్ధి కోసం మొత్తం రూ. 6,315 కోట్లు లాభాల నుండి తీసిన ఆర్థిక వనరులను దేనికి ఖర్చుపెట్టారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ.వన్ ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏరియా కార్యదర్శి మేడ రామ్మూర్తి, ఏరియా ట్రెజరర్ గంగిశెట్టి నరసింహులు, ఫిట్ కార్యదర్శి పల్లె శ్రీనివాస్, బొజ్జపల్లి నాగరాజు,పోరండ్ల వెంకటేశం, మడిపెద్ది నరసింహులు, ఆరేపల్లి వెంకటరాజం, మేడ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మటన్ మహా ప్రియం. గురు..కిలో రూ.800

## మధ్యతరగతి ప్రజలపై నిత్యావసరాల ధరల భారం



**ముస్తాబాద్ అక్టోబర్ 10( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలో మటన్ ధరలు చుక్కలనంటుతున్నాయి. పెద్దల అమావాస్య పండగల సమయం కావడం, నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో మటన్ వ్యాపారులు కూడా ధరలను భారీగా పెంచేశారు. పట్టణ కేంద్రంలోని మటన్ షాపుల్లో కిలో మటన్ ధర ఏకంగా రూ.800కి చేరింది. అంటే కేవలం 100 గ్రాముల మటన్ కొనుగోలు చేయాలన్నా వ్యాపారులు రూ.100 దాకా వసూలు చేస్తున్నారు. పండగ పూట కాస్త ప్రశాంతంగా గడుపుదామనుకునే సామాన్యులకు ఈ భారం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఒకరి తర్వాత ఒకరు వరుసగా అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతుండటంతో, మధ్యతరగతి , పేద ప్రజలు బ్రతకడమే కష్టంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారు స్పందించి మటన్ ఇతర నిత్యావసరాల ధరలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆనంతుల రాజుకు ఘన సన్మానం

## ఆర్య వైశ్య మహాసభ వాసవి సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకం



**8వ కాలనీ (జనంసాక్షి),అక్టోబర్ 10:** ఆర్య వైశ్య మహాసభ వాసవి సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆనంతుల రాజు నియామకమైన సందర్భంగా 15వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, తమ డివిజన్‌కు చెందిన ఆనంతుల రాజుకు రాష్ట్ర స్థాయిలో కీలక పదవి లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గొప్ప సేవా గుణం కలిగిన ఆనంతుల రాజును రాష్ట్ర స్థాయి పదవికి ఎంపిక చేసిన ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడికి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకం ద్వారా ప్రజాసేవలో ఆయన మరింత చురుకుగా పాల్గొని, సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బండి వెంకట్రాజం గౌడ్, బత్తిని చిన్న శ్రీనివాస్ గౌడ్, మైనారిటీ నాయకుడు మాషూక్ రబ్బానీ, కర్రి నవీన్, తంగళ్లపెల్లి సదానందం, బత్తిని ప్రశాంత్, షేక్, జనగామ శేఖర్, సుధాకర్, రవీందర్ రెడ్డి, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన స్తంభాలు బిగించిన గ్రామ సర్పంచ్ రేసు రఘు



**ముస్తాబాద్ అక్టోబర్ 10 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం గన్నె వారిపల్లె (నరసింహుల తండాలో) నూతన స్తంభాలు బిగించి భూమిపూజ చేసిన గన్నె వారిపల్లె సర్పంచ్ రేసు రఘు మాట్లాడుతూ గ్రామంలో రాత్రి అయిందంటే చీకటి తో ఇబ్బందికరంగా ఉండేది అధికారుల సహకారంతో నూతన పోల్లు ఏర్పాటు చేసి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి గ్రామస్తులు సహకారంతో ముందుకు పోతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో , ఉప సర్పంచ్ కోదాటి రాజు వార్డు సభ్యులు రామవత్ చందు పంచాయతీ సెక్రెటరీ సందీప్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# కానిస్టేబుల్ సస్పెండ్

**ముస్తాబాద్ అక్టోబర్ 10 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలో స్థానిక ఠాణాలో వీధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అరుణ్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు ఇచ్చారని సిరిసిల్ల రూలర్ సిఐ నాగేశ్వరావు తెలిపారు. ముస్తాబాద్ కు వచ్చిన సందర్భంగా కానిస్టేబుల్ అరుణ్ పై వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకున్నట్లు సిఐ తెలిపారు

## రాజీవ్ నగర్‌లో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

### మహిళలతో ఆటపాటల్లో పాల్గొన్న బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సంధ్యారాణి



**అంతర్గాం, జనంసాక్షి :**లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ ఆధ్వర్యంలో రాజీవ్ నగర్‌లో వల్స సుజాత నివాసంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి కాలనీ మహిళలతో కలిసి వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, అనంతరం వారితో కలిసి బతుకమ్మ ఆడుతూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలతో మమేకమై పండుగ సంబరాలను పంచుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని, మహిళల ఐక్యతకు, ఆత్మీయతకు ఈ వేడుకలు నిదర్శనమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విజయ తిరుమల కనకలక్ష్మి లచ్చమ్మ కళావతి మహేశ్వరి శ్యామల పద్మ సాయిప్రియ సరిత కవిత పావని శ్వేత భాగ్య సంజన రమ్య శారద శాన్వి యశస్వినీ శాన్విక తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

### సీఐ. వీరయ్య




**సదాశివనగర్, అక్టోబర్ 10 (జనంసాక్షి):**దుర్గామాత ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలని సదాశివనగర్ సీఐ. వీరయ్య నిర్వాహకులకు సూచించారు. సదాశివనగర్ సర్కిల్ కార్యాలయంలో దుర్గామాత ఉత్సవాల నిర్వహణపై శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సదాశివనగర్ సీఐ, ఎస్ఐ పుష్పరాజ్ దుర్గామాత విగ్రహాల నిర్వాహకులు, గ్రామ పూజారులు, వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గామాత ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు. పండుగల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు, గ్రామ పెద్దలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, మతసామరస్యాన్ని కాపాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఉత్సవాల నిర్వహణలో పోలీసుల సూచనలు పాటిస్తూ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు.

## కెపాసిటర్లను తప్పకుండా అమర్చుకోవాలి

### : ఏఈ

**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 10 (జనంసాక్షి):** మండలంలోని వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు తమ వ్యవసాయ మోటార్ల స్టార్టర్ బాక్సులలో తగిన సామర్థ్యం గల కెపాసిటర్లను తప్పనిసరిగా అమర్చుకోవాలని ఇన్చార్జి సాయినాథ్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. కెపాసిటర్లను అమర్చుకోవడం ద్వారా విద్యుత్ శక్తి గుణకం మెరుగుపడి, వోల్టేజ్ స్థిరీకరణకు తోడ్పడుతుందని తెలిపారు. తద్వారా విద్యుత్ వ్యవస్థపై అనవసర భారం తగ్గి, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు అధిక లోడుతో దెబ్బతినే ప్రమాదాన్ని తగ్గించవచ్చని అన్నారు. రైతులందరూ విద్యుత్ శాఖ సూచనల మేరకు కెపాసిటర్లను అమర్చుకొని, విద్యుత్ పరికరాల రక్షణకు సహకరించాలని కోరారు.

## అమర కళాకారులకు ఘనంగా నివాళులర్పించిన గోదావరి కళా సంఘాల సమాఖ్య

**గోదావరిఖని, జనంసాక్షి :** పితృ అమావాస్యను పురస్కరించుకొని గోదావరిఖని ఆర్టీసీ డిపో ముందు గల శ్రీ వెంకటేశ్వర సమావేశ మందిరంలో గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో అమర కళాకారులకు నివాళులు కార్యక్రమాన్ని నిర్వహించి గోదావరిఖని కళా రంగంలో కళాకారులుగా విశిష్ట సేవలు అందించి అమరులైన 60 మంది కళాకారులను స్మరించుకొని ఘనంగా నివాళులు అర్పించినారు. అమరులైన దయ పుల్లయ్య సతీమణి లక్ష్మి, దాముఖ పోచం సతీమణి సుశీల, పౌరాణిక మేకప్ కళాకారులు వడ్డేపల్లి బానయ్య సతీమణి సుజాత, పౌరాణిక రామాయణ కళాకారులు కారుపాకల అంజయ సతీమణి మాధవి కి సాలువాలు జ్ఞాపకాలతో ఆత్మీయంగా సన్మానించినారు. గోదావరి కళా సంఘాల సమాఖ్యకు సేవలందించి అమరులైన కళాకారులు సిహెచ్ జాకబ్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు రాదండి రాజలింగయ్య బొమ్మక శివరాం సల్లం ప్రభు కుమార్ దాముఖ పోషం వడ్డేపల్లి బాణయ్య నెట్టూరి రాజరత్నం మొదలగు వారిని స్మరించుకుంటూ గీతాలను ఆలపించినారు. కార్యక్రమంలో సినిమా పాటలు జానపద గీతాలు శాస్త్రీయ నృత్యాలు జానపద గీతాలు లలిత గీతాలు భజన గీతాలతో అమరకళాకారులకు నివాళులు అర్పించినారు. 200 మంది కళాకారులు ఈ కార్యక్రమంలో ప్రదర్శనలు ఇచ్చినారు. కళా సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అమర కళాకారుల సతీమణుల చేత జ్యోతి ప్రజ్వలన చేసి రెండు నిమిషాలు మౌనం



పాటించి శ్రద్ధాంజలి ఘటించినారు. అమర కళాకారుల సేవలను కొనియాడుతూ వారి యొక్క కళా వారసత్వాన్ని కొనసాగిస్తామని కళాకారులు కార్యక్రమంలో నినదించినారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య ఉపాధ్యాయులు సోగాల వెంకటి, ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి నాగుల శ్రీనివాస్, సమాఖ్య సలహాదారులు కాసిపాక రాజమౌళి, నూకల మొండి, టి. అంజిబాబు, లెల్లెల వెంకటేశ్వరరావు, వేముల అశోక్ , కొండల మారుతి, సిరికొండ బోస్, లావణ్య, పుష్పలత, సందీప్ , కాలిగాంటి సంపత్, నూకల మొండి, బట్టల గీత, డాన్స్ మాస్టర్ విష్ణు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొని పాటలు పాడి ప్రదర్శన ఇచ్చిన కళాకారులకు మెమెంటోలను అందజేసినారు.

## క్రిమినల్ చట్టాలపై న్యాయవాదులకు శిక్షణ

**కరీంనగర్ లీగల్, అక్టోబర్ 10 (జనంసాక్షి):** కరీంనగర్ బార్ అసోసియేషన్ సౌజన్యంతో సెంటర్ ఫర్ లెర్నింగ్ అండ్ ప్రాక్టిసింగ్ లా ఆధ్వర్యంలో శనివారం గోపికృష్ణ ఫంక్షన్ హాల్‌లో క్రిమినల్ ట్రయల్‌లోని కీలక అంశాలు, క్రిమినల్ చట్టాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా జడ్జి ఎస్. శివకుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సెంటర్ ఫర్ లెర్నింగ్ అండ్ ప్రాక్టిసింగ్ లా వ్యవస్థాపకుడు, అడ్వకేట్ ఏ.పీ. సురేష్ రామ్ న్యాయవాదులకు క్రిమినల్ చట్టాలపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి చంద్రపాటి కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు బండ శివకుమార్, బొడ్ల గీతారాణి, కార్యదర్శి సుంకె దేవకిషన్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ బెజ్జంకి శ్రీకాంత్, కోశాధికారి బొజ్జ స్వామి, లైబ్రరీ సెక్రటరీ బోడబట్ల రాజేష్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ముప్పిడి మదన్ బాబుతో పాటు న్యాయవాదులు డి. మల్లయ్య, కుసుంబ కృష్ణారావు, సజన్ కుమార్, ఎర్రం రాజారెడ్డి, గంట సతీష్, బండ రాజశ్రీ,




మంతెన శ్రీను, చిట్టంపెల్లి కిరణ్ కుమార్, మనోహర్ పటేల్, రాజి రెడ్డి పాల్గొన్నారు. పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, జస్టిస్ కుమారయ్య లా కళాశాల న్యాయ విద్యార్థులు ఇతర లా కళాశాలల న్యాయ విద్యార్థులు హాజరయ్యారు.

## నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిపై ఉత్కంఠకు తెర

### ఎస్సీ జనరల్ రిజర్వేషన్‌తో తెరపైకి సుభాష్ యాదవ్ పేరు దాదాపు కరారు

### కాంగ్రెస్ పెద్దల ఆశీర్వాదాం దక్కిందనే సమాచారం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 జనం సాక్షి:**నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి సంబంధించిన రాజకీయ పరిణామాలు జిల్లాలో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎస్టీ జనరల్ కేటగిరీకి కేటాయించడంతో ఆశావహుల్లో ఆశలు చిగురించగా, ఈ పదవి ఎవరిని వరించనుందన్న అంశంపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. ముఖ్యంగా సుభాష్ యాదవ్ పేరు ప్రముఖంగా వినిపిస్తుండగా అదే చైర్మన్ పదవిపై ఆశావహుల దృష్టి. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారనే ప్రచారం స్థానిక రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ఈ క్రమంలో సుభాష్ యాదవ్ వ్యవసాయ శాఖకు సంబంధించిన ముఖ్య నేతలతో సంప్రదింపులు జరుపుతూ, తనకు అనుకూలంగా ప్రయత్నాలు చేస్తున్నారనే చర్చ సాగుతోంది. దీంతో ఆయనకు చైర్మన్ పదవి దక్కే అవకాశాలున్నాయనే ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. ఆయన నియామకం ఖరారైందనే వాదనలు వినిపిస్తున్న



ప్పటికీ, ఈ విషయంపై అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. దీంతో అసలు చైర్మన్ పదవి ఎవరికి దక్కనుంది? పార్టీ నాయకత్వం ఎవరి వైపు మొగ్గు చూపనుంది? అన్న ప్రశ్నలు స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ..అధిష్ఠానం నిర్ణయంపైనే ఉత్కంఠమార్కెట్ కమిటీ చైర్మన్ నియామకంలో పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయం కీలకంగా మారనుంది. సామాజిక సమీకరణాలు, పార్టీకి చేసిన సేవలు, స్థానిక నాయకుల మద్దతు వంటి అంశాలు నియామకంపై ప్రభావం చూపే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఆశావహులు తమ ప్రయత్నాలను కొనసాగిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, సుభాష్ యాదవ్ నియామకం ఖరారైందనే విషయంపై అధికారిక ప్రకటన వెలువడినట్లు నిర్ధారణ లేదు. పార్టీ అధిష్ఠానం నుంచి స్పష్టత వచ్చే వరకు ఆశావహులుగా, ప్రచారంలో ఉన్న అభ్యర్థులుగానే పరిగణించాల్సి ఉంటుంది. మొత్తానికి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్టి జనరల్ కేటగిరీకి రిజర్వ్ కావడంతో రాజకీయ వేడి పెరిగింది. ఆశావహుల ప్రయత్నాలు, నాయకుల సంప్రదింపులు, అధిష్ఠానం నిర్ణయం నేపథ్యంలో రానున్న నాలుగు రోజుల్లో ఈ నియామకంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## గన్నేరువరంలో కన్నులపండుగగా బతుకమ్మ వేడుకలు

### రంగురంగుల పూలతో గ్రామ వీధులన్నీ కళకళ!

**గన్నేరువరం, అక్టోబర్ 10 (జనంసాక్షి):**తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవ పండుగ అయిన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు గన్నేరువరం మండలంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని ప్రతి గ్రామంలో మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో హోరెత్తించారు. మహిళలు సంప్రదాయ చీరల్లో ముస్తాబై, తంగేడు, గునుగు, బంతి పూలతో గుమ్మడికాయ ఆకారంలో బతుకమ్మను అందంగా తీర్చిదిద్దారు. “ఉయ్యాలో ఉయ్యాలో” అంటూ చప్పట్లతో ఆడిపాడుతూ, బతుకమ్మ పాటలతో గ్రామ వీధులన్నీ మారుమోగాయి.



## తెలంగాణలో విద్యుత్ చార్జీల పెంపు విరమించుకోవాలి

**ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ డిమాండ్**



గోదావరిఖని, జనంసాక్షి : తెలంగాణలో ట్రూ-అప్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీల పెంపు ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బంది పడుతున్న ప్రజలపై ఈ నిర్ణయం అదనపు భారం మోపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (టి జి ఈ ఆర్ సి) రాష్ట్రంలోని డిస్కమ్‌లకు రూ. 5,420 కోట్ల ట్రూ-అప్ చార్జీలను వినియోగదారుల నుండి వసూలు చేసుకోవడానికి అనుమతి ఇచ్చిందని, దీని ప్రకారం నవంబర్ 2026 నుండి విద్యుత్ వినియోగంపై ప్రతి యూనిట్‌కు 30 పైసలు అదనంగా వసూలు చేస్తారని ఆయన పేర్కొన్నారు. డిసెంబర్ 2026 నుండి ఈ అదనపు వసూలు యూనిట్‌కు 50 పైసలకు పెరుగుతుందని, దీని కాలపరిమితి దక్షిణ తెలంగాణ (టి జి ఎస్ పి డి సి ఎల్) వినియోగదారులకు 29 నెలల పాటు, ఉత్తర తెలంగాణ (టి జి ఎన్ పి డి సి ఎల్) పరిధిలో 26 నెలల పాటు సాధారణ ప్రజలపై ఈ అదనపు భారం కొనసాగుతుందని ఆయన తెలిపారు.

**ప్రభుత్వమే భరించాలని ప్రజల డిమాండ్:**

గత ఆర్థిక సంవత్సరాల్లో జరిగిన అదనపు విద్యుత్ కొనుగోళ్ల నష్టాలను (ట్రూ-అప్ చార్జీలు) ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే సబ్సిడీ రూపంలో భరించాలని సామాన్య ప్రజలు కోరుతున్నారని ఆయన అన్నారు.

## అట్టహాసంగా సీజన్ 2 సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం

**సుల్తానాబాద్,అక్టోబర్ 10(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు కౌన్సిలర్ సామాజిక సేవకులు భాకం సాయికిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సీజన్ 2 సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ విజయ రమణారావు హాజరై పోటీలను ప్రారంభించారు. పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి లో నిర్వహించే క్రికెట్ పోటీలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం ముస్తాబయింది. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, క్రికెట్ పోటీలు నిర్వహిస్తుండడంతో, యువత ఉత్సాహంగా పాల్గొంటున్నా రు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆరవ వార్డు కౌన్సిలర్ సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ యువతను ప్రోత్సహించేందుకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత క్రీడల పట్ల ఆసక్తిని కనపరచాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజులలో ఇంకా క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు, క్రీడారంగాన్ని, తీర్చిదిద్దుతామని తెలిపారు.





## పూల పండుగ బతుకమ్మ.. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక

**తొమ్మిది రోజుల పాటు ప్రకృతి ఆరాధన.. ఆడపడుచుల ఆత్మీయతకు అద్దం..**

**తరతరాల సాంస్కృతిక వారసత్వానికి నిలువెత్తు రూపం**

**గంభీరావుపేట, అక్టోబర్ 10 (జనంసాక్షి):** తెలంగాణ పల్లెల్లో పూల పరిమళాలు వెదజల్లుతున్నాయి.. వీధివీధినా బతుకమ్మ పాటలు మార్మోగుతున్నాయి.. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ ఆడపడుచులు చేరి ఆటపాటలతో సందడి చేస్తున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మీయత, ఐకమత్యానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ రాష్ట్రవ్యాప్తంగా అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. వర్షాకాలం ముగింపు దశకు చేరుకొని ప్రకృతి పచ్చదనంతో కళకళలాడే సమయంలో వచ్చే ఈ పూల పండుగ తెలంగాణ ప్రజల జీవితాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. కేవలం ఆధ్యాత్మిక వేడుకగానే కాకుండా ప్రకృతిని ఆరాధించే పండుగగా, మహిళల సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే ఉత్సవంగా బతుకమ్మ ప్రత్యేకతను సంతరించుకుంది.పూలను పేర్చి పూజించే సంప్రదాయం.. ప్రకృతితో ముడిపడిన జీవన విధానంబతుకమ్మ పండుగను సాధారణంగా సెప్టెంబర్?అక్టోబర్ నెలల్లో, ఆశ్వయుజ మాసానికి ముందు వచ్చే మహాలయ అమావాస్య నుంచి దుర్గాష్టమి వరకు తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం తిథులు, పంచాంగాన్ని బట్టి పండుగ తేదీలు మారుతుంటాయి. ఈ తొమ్మిది రోజులు మహిళలు ప్రతిరోజూ ప్రత్యేకంగా బతుకమ్మలను పేర్చి పూజలు నిర్వహిస్తారు. చివరి రోజు సద్దుల బతుకమ్మతో వేడుకలు అత్యంత వైభవంగా ముగుస్తాయి. తెలంగాణ పూల పండుగగా ప్రసిద్ధి చెందిన బతుకమ్మ రాష్ట్ర సాంస్కృతిక గుర్తింపులో అంతర్భాగంగా నిలుస్తోంది.

## పేదలకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**రూ.4.50 లక్షల విలువైన చెక్కులు అందజేసిన ఫ్యాక్స్ చైర్మన్ వేషాల వెంకటి**



**గంభీరావుపేట అక్టోబర్ 10 జనంసాక్షి:** ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేద కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను ఫ్యాక్స్ చైర్మన్ వేషాల వెంకటి పంపిణీ చేశారు.గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్న పేదలకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వేషాల వెంకటి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 10 మంది లబ్ధిదారులకు మొత్తం సుమారు రూ.4.50 లక్షల విలువైన చెక్కులను అందజేశారు.ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థికంగా అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు గంద్యాడపు శంకర్ పాల్గొన్నారు.

## కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

వైద్యుల అంజన్ కుమార్, ఆకారపు భాస్కర్ రెడ్డి, అబ్దుల్ రెహమాన్, పర్వత మల్లేశం, వరాల నర్సింగం, కాంతాల జగన్ రెడ్డి, మూల జయపాల్, దన్నసింగ్, కామ్ రెడ్డి రాంరెడ్డి, సాయిని తిరుపతి,లాయికు, కంకణాల అనిల్ కుమార్ గుప్తా,గట్టు ప్రశాంత్, కలీముద్దీన్, పడిశెట్టి భూమయ్య, చింతల ఎల్లారెడ్డి, మిర్యాల శ్రీధర్ రెడ్డి, అందశంకర్, పట్టెం రాజేష్, పున్న అనిల్, జాకీ, భూపతి శ్రీనివాస్, జివన్ ఆనంద్, హైమద్, తాండ్ర శంకర్ లకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి రహమతు హుస్సేన్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి నిరాహార దీక్ష చేసినవారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసినారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు ఆకుల నరసయ్య, ఎండి తాజ్, కర్ర రాజశేఖర్, శ్రావణ్ నాయక్, ఆహమ్మద్ అలీ, వెన్నం రజిత రెడ్డి, వరాల నర్సింగం, ఫహద్, కాంతాల జగన్ రెడ్డి, ఆకుల ఉదయ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, సరిల్లా రతన్ రాజు, జల్లోజు శ్రీనివాస్, అమేర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి సేవలో దేవదాయ-శాఖ కమిషనర్



**మల్యాల అక్టోబర్ 10 (జనంసాక్షి)** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు ఆంజనేయస్వామిని శనివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీమంతి హనుమంతరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.దేవస్థానం కార్యనిర్వాహణాధికారి అర్చకులు అంజనా రెడ్డి కమిషనర్ స్వాగతం పలికారు.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేదమంత్రోచ్ఛారణలతో కమిషనర్ ఆశీర్వచనం అందజేశారు.కమిషనర్ మాట్లాడుతూ కొండగట్టు దేవస్థాన అభివృద్ధికి అవసరమైన పలు అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి రూ.35.19 కోట్ల నిధులతో 96 గదుల ధర్మసత్రం మరియు దీక్ష విరమణ మండపం నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయిందని, పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.నవంబర్ 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ స్వామివారి చందనోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో దేవస్థాన ఈవో అంజనా రెడ్డి,ఏఈఓ హరిహరనాథ్,పర్యవేక్షకులు సునీల్ కుమార్, ప్రధాన అర్చకుడు చిరంజీవి స్వామి,అర్చకులు మారుతి ప్రసాద్, స్థానాచార్యులు కపిందర్, ఆలయ పరిశీలకులు అశోక్ దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొదురుపాక బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదం.. ఆటో డ్రైవర్ మృతి



**బోయినపల్లి, అక్టోబర్ 10 (జనంసాక్షి):** బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొదురుపాక బ్రిడ్జి ఎక్కే రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ఆటో డ్రైవర్ దుర్మరణం చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేములవాడకు చెందిన నాగ శేఖర్ (29) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అతను వేములవాడకు చెందిన ఎం.డి. సోహెల్‌కు సంబంధించిన ఆటోను నడుపుతున్నాడు. ఈ క్రమంలో శనివారం ఉదయం సుమారు 9:00 గంటలకు మరో ఆటో కొనుగోలు చేసేందుకు నాగ శేఖర్ తన యజమాని ఎం.డి. సోహెల్‌తో కలిసి వెంకట్రావుపల్లి గ్రామానికి వెళ్లాడు. పనులు ముగించుకుని తిరిగి వస్తున్న సమయంలో.. ఎం.డి. సోహెల్ నడుపుతున్న ఆటో ముందుగా, నాగ శేఖర్ నడుపుతున్న ఆటో వెనుకగా వస్తున్నాయి.మధ్యాహ్నం సుమారు 12:00 గంటల సమయంలో కొదురుపాక రింగ్ రోడ్డు దాటి బ్రిడ్జి ఎక్కే రహదారికి రాగానే.. ముందు వెళ్తున్న ఎం.డి. సోహెల్ ఎలాంటి సిగ్నల్ ఇవ్వకుండా అకస్మాత్తుగా బ్రేకులు వేశాడు. దీంతో వెనుక వస్తున్న నాగ శేఖర్ ఆటో అదుపుతప్పి ముందున్న ఆటోను ఢీకొట్టి కుడివైపునకు పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో ముందు అద్దం పగిలిపోగా.. నాగ శేఖర్ మెడ కుడివైపు తీవ్ర గాయమైంది. రక్తస్రావం ఎక్కువ కావడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య నాగ అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బోయినపల్లి ఎస్సై ఎన్. రమాకాంత్ తెలిపారు.

## రాష్ట్ర స్థాయిలో ఉత్తమ తహశీల్దారుగా రామగుండం తహసీల్దార్ రవీందర్ రావు



అంతర్గాం, జనంసాక్షి : ఉత్తమ తహసీల్దారుగా రామగుండం తహసిల్దార్ రవీందర్ ఎంపికయ్యారు. తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా అవార్డును రామగుండం తాసిల్దార్ రవీంద్రరావు అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతి లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శివ ప్రతాప్ శుక్ల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గత పది సంవత్సరాలుగా సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న కొలుగూరి రవీందర్రావుకు తెలంగాణ రాష్ట్ర తహసిల్దార్లలో మొదటి స్థానం సంపాదించి గవర్నర్ చేత అవార్డు తీసుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్ టీ ఐ వారోత్సవాలు ? 2026 సందర్భంగా ప్రత్యేక కేటగిరీ అవార్డులలో మండల కార్యాలయం విభాగంలో రామగుండం తహసీల్దార్ కార్యాలయం అవార్డుకు ఎంపిక కావడం ఎంతో గర్వకారణం.ఈ సందర్భంగా రామగుండం తహసీల్దార్ హృదయపూర్వక అభినందనలు. సమాచార హక్కు చట్టం అమలులో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో మీరు చేస్తున్న కృషికి ఈ గుర్తింపు నిదర్శనం.

# ప్రభుత్వ ఉద్యోగులపై విషప్రచారం సిగ్గుచేటు

◆ పెన్షన్ భిక్ష కాదు .. ఉద్యోగి హక్కు

ప్రజాపాలన కు వెన్నెముక ప్రభుత్వ ఉద్యోగులు

◆వారి సేవలను కించపరిస్తే సహించేది లేదు

◆లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ వ్యాఖ్యల పై జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఖండన



కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 10 (జనంసాక్షి) : ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్, వారి సేవలు, ఆర్థిక భద్రతపై వాస్తవాలను పక్కనపెట్టి, ప్రజల్లో ఉద్యోగుల పట్ల అపోహలు కలిగించే విధంగా వ్యాసాలు రాయడం, వ్యాఖ్యలు చేయడం బాధ్యతాయుతమైన ప్రజాస్వామ్యవాదికి తగదని కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఒకప్పుడు ఐఏఎస్ అధికారిగా, శాసనసభ్యుడిగా పనిచేసిన అనుభవం ఉన్న లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ వంటి వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగుల కష్టాలను, వారి సేవలను, పదవీ విరమణ అనంతర భద్రత అవసరాన్ని అర్థం చేసుకోకుండా మాట్లాడటం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని నడిపించేది ఎవరు? దేశ జనాభాలో ప్రభుత్వ ఉద్యోగుల వాటా సుమారు రెండు శాతమే అయినప్పటికీ, ఆ ఉద్యోగుల నిరంతర సేవలతోనే మిగిలిన ప్రజలకు ప్రభుత్వ పాలన, సంక్షేమ పథకాలు, విద్య, వైద్యం, భద్రత వంటి సేవలు అందుతున్నాయని, ప్రభుత్వ ఉద్యోగులు లేకుండా ప్రజాపాలన సాధ్యమవుతుందా? ప్రభుత్వ విధానాలను రూపొందించడం ఒక భాగమైతే, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసి ప్రజలకు ఫలితాలు అందించడం మరో కీలకమైన భాగమని, ఆ బాధ్యతను నిర్వర్తించేది ప్రభుత్వ ఉద్యోగులే అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా నిలిచే ఉద్యోగుల సేవలను విస్మరించి, వారిపై విషం చిమ్మే విధంగా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను అవమానించడం అంటే ప్రజాసేవను అవమానించడమే అని పెన్షన్ భిక్ష కాదు – ఉద్యోగి గౌరవప్రదమైన జీవితానికి సంబంధించిన హక్కు అని ఉద్యోగుల సేవలను గుర్తించాలని, వారి హక్కులను గౌరవించాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు కోరారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

### రాష్ట్రవ్యాప్తంగా వైభవోపేతంగా బతుకమ్మ పండుగను జరుపుకుంటారు




కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 10 (జనంసాక్షి) : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ మైదానంలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ & కాలేజెస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి బతుకమ్మ ఉత్సవాలకు వారి సతీమణి డా.వి.వనజా నరేందర్ రెడ్డి గతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు మైదానంలో జ్యోతి ప్రజ్వలన చేసి, దుర్గామాత కు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం బతుకమ్మ ఉత్సవాలను ఎంతో వైభవంగా, ఉత్సాహంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని చెప్పారు. ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ ఏడాది బతుకమ్మ వేడుకలను ఎంతో భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించడం జరిగిందని వారు చెప్పారు. తొమ్మిది రోజుల బతుకమ్మ ఉత్సవాల్లో చివరి రోజైన సద్దుల బతుకమ్మ వేడుకలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉన్నదని, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ఎంతో ఆనందంగా జరుపుకునే బతుకమ్మ పండుగ మన సంస్కృతి వైభవానికి ప్రతిబింబమని, తరతరాలుగా వస్తున్న ఈ అద్భుతమైన సంప్రదాయాన్ని కాపాడుకుంటూ భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని చెప్పారు. ఉత్సవాలలో భాగంగా విద్యార్థినిలు అందంగా అలంకరించిన బతుకమ్మలను తీసుకువచ్చి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జానపద గేయాల మీద చేసిన నృత్య ప్రదర్శనలు ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎంపీడీవో కార్యాలయ చెట్ల కింద ఉండకండి

### వాహనాలు కూడా నిలపరాదు - ఎంపీడీవో దివ్యదర్శనరావు

సుల్తానాబాద్,అక్టోబర్ 10(జనంసాక్షి) : సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న మర్రి చెట్టు క్రింద నిలబడటం కానీ వాహనాలు పెట్టడం కానీ చేయవద్దని ఎంపీడీవో దివ్య దర్శనరావు సూచించారు. శనివారం,మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న రావి చెట్టు పెద్దకొమ్మ విరిగిపడిందని, అదృష్టవశాత్తు, సెలవు రోజు కావడంతో,చెట్టు కింద ఎవరు లేరని తెలిపారు. ఉంటే పెద్ద ప్రమాదం జరిగేదని, తాను బుధవారం వరకు ట్రైనింగ్ లో ఉన్నానని, గురువారం చెట్లను పరిశీలించి వీక్ ఉన్న చెట్లను తొలగిస్తానని తెలిపారు. చెట్ల క్రింద ప్రజలు నిలబడదం గాని వాహనాలు పెట్టడం గాని చేయవద్దని ఎంపీడీవో దివ్య దర్శనరావు కోరారు.





## జిల్లావ్యాప్తంగా మొదలైన బతుకమ్మ వేడుకలు

పెద్దపల్లి అక్టోబర్ 10(జనం సాక్షి) తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభమైన సంప్రదాయ బతుకమ్మ వేడుకలు శనివారం జిల్లా వ్యాప్తంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మహిళలు గౌరమ్మను, పూజించి, తీరొక్క పువ్వుతో బతుకమ్మను అలంకరించి వేడుకల్లో పాల్గొని 9 రోజులపాటు బాలికలు, చిన్నారులు వేడుకల్లో పాల్గొన్నారు. శనివారం ప్రారంభమైన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు, అంబరాన్ని అంటిన సంబరాలతో అర్ధరాత్రి వరకు సాంప్రదాయ బద్ధంగా బతుకమ్మ పాటలతో సంబరాలు జరుపుకున్నారు.

## కరీంనగర్‌లో హెచ్‌సీఏ మహిళల క్రికెట్ శిక్షణ శిబిరం ప్రారంభం

### నాలుగు జిల్లాల నుంచి 50 మంది మహిళా క్రికెటర్లకు శిక్షణ




కరీంనగర్ కల్చరల్, అక్టోబర్ 10 (జనంసాక్షి) మహిళా క్రికెటర్లలో నైపుణ్యాలను పెంపొందించి, రాష్ట్రంలో మహిళా క్రికెట్ అభివృద్ధికి మరిన్ని అవకాశాలు కల్పించే లక్ష్యంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని అలుగునూరు వీజేఆర్ క్రికెట్ గ్రౌండ్ అండ్ అకాడమీలో మహిళల రెసిడెన్షియల్ క్రికెట్ శిక్షణ శిబిరం శనివారం ప్రారంభమైంది. అక్టోబర్ 10 నుంచి 18వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు ఈ శిబిరం కొనసాగనుంది. అంతర్జాతీయ క్రికెటర్, హెచ్‌సీఏ మహిళా క్రికెట్ అభివృద్ధి విభాగం అధిపతి సునీత ఆనంద్, హెచ్‌సీఏ సీనియర్ సభ్యులు రియాజ్ ఖురేషీ, మనసా దేవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నాలుగు జిల్లాల నుంచి శిక్షణకు హాజరైన 50 మంది మహిళా క్రికెటర్లకు టీ20 గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్, కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ (కేడీసీఏ) అధ్యక్షుడు అగం రావు స్వాగతం పలికారు.ఈ శిక్షణ శిబిరంలో హెడ్ కోచ్‌గా రాధాకృష్ణ, అసిస్టెంట్ కోచ్‌గా పీబీ సాయి లేహ, ఫీల్డింగ్ కోచ్‌గా అబ్దుల్ రహీమ్, ఫిజియోథెరపిస్ట్‌గా దీక్షిత వల్లూరు వ్యవహరిస్తున్నారు. క్రీడాకారిణులకు క్రికెట్‌లోని మెలకువలు, సాంకేతిక నైపుణ్యాలు, ఫీల్డింగ్, శారీరక దృఢత్వానికి సంబంధించిన అంశాల్లో శిక్షణ అందించనున్నారు.మహిళా క్రికెటర్లు తమ ఆటతీరును మెరుగుపరచుకోవడంతో పాటు ఉన్నతస్థాయి పోటీల్లో రాణించేందుకు ఈ శిబిరం దోహదపడనుంది. తెలంగాణలో మహిళా క్రికెట్‌ను మరింత ప్రోత్సహించడం, ప్రతిభావంతులైన క్రీడాకారిణులను గుర్తించి వారికి నాణ్యమైన శిక్షణ అందించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేడీసీఏ ఉపాధ్యక్షుడు మహేందర్ గౌడ్, కార్యదర్శి మనోహర్ రావు, కార్యవర్గ సభ్యులు అజిత్ రావు, విద్యాసాగర్, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మా నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

### ప్రభుత్వానికి లంబాడిపల్లి గ్రామస్తుల విన్నపం..

చిగురుమామిడి అక్టోబర్ 10(జనంసాక్షి): తమకు ఎలాంటి ఆస్తులు,భూములు లేవని,రోజువారీ కూలీ పనులపైనే ఆధారపడి జీవిస్తున్నామని తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయకుండా ఇందిరమ్మ కమిటీ మెంబర్లు ఇబ్బందులు పెడుతున్నారని లంబాడిపల్లి గ్రామానికి చెందిన గంజి మానెవ్వ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.మొత్తం ఆరుగురు సభ్యులు ఉన్న తమ కుటుంబానికి ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి లబ్ధి చేకూరలేదని వారు తెలిపారు. రోజువారీ కూలి పనులు చేసుకుంటేనే ఇల్లు గడిచే పరిస్థితి ఉందని,శాశ్వత నివాసం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మానెవ్వ పేర్కొన్నారు.వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతూ, పరదాలు వేసుకుని ఉంటున్నప్పటికీ, కోతుల బెడదతో చిన్నపిల్లలతో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నామని వారు కన్నీటిపర్యంతమయ్యారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, తమకు అర్హత ప్రాతిపదికన ఇందిరమ్మ ఇల్లు తప్పకుండా వచ్చేలా చూడాలని,తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆమె ప్రభుత్వానికి, స్థానిక అధికారులకు,ప్రజాప్రతినిధులకు చేతులు జోడించి విన్నవించారు.



**అర్హుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీ మెంబర్ల నిర్లక్ష్యం...?**

ఇందిరమ్మ ఇండ్ల అర్హులను ఎంపిక చేయడంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.నిజమైన అర్హులకు అన్యాయం చేస్తూ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా కొందరు కమిటీ సభ్యుల తీరు ఉందనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి,గంజి మానెవ్వ వంటి నిరుపేద కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ట్రాన్స్ ఫార్మర్ దొంగతనలా కేసుల్లో నిందితుడు అరెస్ట్

**○కామారెడ్డి జిల్లా ఎస్పి ఎం. రాజేష్ చంద్ర ఆదేశాలతో ఆపరేషన్ నిర్వహణ**

**○73 ట్రాన్స్ ఫార్మర్ చోరీలతో సంబంధం 54 కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు పోలీసులు వెల్లడి**

**భిక్కనూరు అక్టోబర్ 10 (జనంసాక్షి):-** భిక్కనూరు మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ లో నమోదైన క్రైమ్ నెంబర్ 340/2026 కేసులో తక్ షంషేర్ సింగ్ తో పాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న బల్జిత్ సింగ్,చతుర్ సింగ్ తక్,రూప్ సింగ్, చతుర్ సింగ్ తక్,లఖన్ చతుర్ సింగ్ తక్ లను గతంలో అరెస్టు చేసి, సెప్టెంబర్ 11న కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కు తరలించారు. అయితే తక్ షంషేర్ సింగ్ అప్పటినుంచి పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. కామారెడ్డి,మెదక్ జిల్లాల పరిధిలో ట్రాన్స్ ఫార్మర్ దొంగతనాలకు సంబంధించిన కేసుల్లో పరారీలో ఉన్న నిందితుడిని భిక్కనూరు పోలీసులు అరెస్టు చేశారు. మరో నేరానికి పాల్పడేందుకు ముందస్తుగా రెక్కీ నిర్వహిస్తున్న సమయంలో తక్ షంషేర్ సింగ్ ను భిక్కనూరు ఎస్సై ఎస్ అనిల్ పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు మొత్తం 54 ట్రాన్స్ ఫార్మర్ దొంగతనాల కేసుల్లో తన ప్రమేయం ఉన్నట్లు విచారణలో వెల్లడించామని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు డి.ఎస్.పి. ఎస్ మధుసూదన్ పర్యవేక్షణలో ఈఆపరేషన్ నిర్వహించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లాలోని భిక్కనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో15, రాజంపేటలో 2, జుక్కల్ లో 5, పెద్దకొడపగల్ లో 1, బిచ్కుందలో 3, మద్నూర్ లో 6, పిట్లంలో 3, ట్రాన్స్ ఫార్మర్ దొంగతనాల కేసులు



నమోదయ్యాయి. అదేవిధంగా మెదక్ జిల్లాలోని చేగుంటలో4, నార్సింగ్ లో 1, నిజాంపేటలో 2, శంకరంపేట లో 2, శివంపేట లో 2, తూప్రాన్ లో 1, వెల్దుర్తి లో 4, రామాయంపేట లో 3, కేసులు నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రాంతంలో ట్రాన్స్ ఫార్మర్ దొంగతనాలకు సంబంధించి నిందితుడి ప్రమేయంపై విచారణ విచారణ కొనసాగుతుందని పేర్కొన్నారు. మొత్తం 73 ట్రాన్స్ ఫార్మర్లు చోరీకి గురైనట్లు ప్రెస్ నోట్ లో వెల్లడించారు. నిందితుడి వద్ద రెండు అక్సర్ బ్లేడ్లు, రెండు కటింగ్ ప్లేయర్లు, రెండు పానాలు, ఒక కట్టర్, ఒక సైకిల్ ట్యూబ్ తో పాటు నంబర్ ప్లేట్ లేని ఫ్యాషన్ ప్రో ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇతర పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులతో నిందితుడికి ఉన్న సంబంధాలపై ఆయా స్టేషన్ల అధికారులతో సమన్వయం చేసుకుంటూ తదుపరి విచారణ చేపడుతున్నారు.ఈఆపరేషన్ లో భిక్కనూరు సిఐ. జగడం నరేష్, ఎస్సై ఎస్.అనిల్, క్రైమ్ పార్టీ సిబ్బంది ఏఎస్ఐ. వెంకట్రావు సిబ్బంది బాలకృష్ణ, శ్రీకాంత్, కిషన్ గౌడ్, శేఖర్ ఈ చర్యలు పాల్గొన్నారు. ఈ క్రమంలో పోలీసులు మాట్లాడుతూ ట్రాన్స్ ఫార్మర్ దొంగతనాలు లేదా ఇతర అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు ప్రజలను కోరారు.

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన మల్యాల సంజీవ్ గౌడ్. రేగడి

**మద్దికుంట గ్రామంలో జరిగిన అవకతవకతలపై విచారణ జరిపించండి**

**బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మల్యాల సంజీవ్ గౌడ్**

సుల్తానాబాద్,అక్టోబర్ 10(జనంసాక్షి) :

మండలంలోని,రేగడి మద్దికుంట గ్రామంలో జరుగుతున్న అవకతవకతలపై విచారణ జరిపించాలని మద్దికుంట గ్రామానికి చెందిన బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మల్యాల సంజీవ్ గౌడ్ శాసనసభ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును శనివారం తన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్యాల సంజీవ్ గౌడ్ మాట్లాడుతూ రేగడి మద్దికుంట గ్రామపంచాయతీ అవినీతి అక్రమాలకు నిలయంగా మారిందని ఆరోపించారు. అవినీతిపై విచారణ జరిపి అవినీతిపరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేగడి మద్దికుంట గ్రామపంచాయతీలో తప్పుడు లెక్కలు రాస్తూ అవినీతికి పాల్పడుతున్నారని మల్యాల సంజీవ్ గౌడ్ ఆరోపించారు. తప్పుడు లెక్కలపై సమగ్రమైన విచారణ జరిపించాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అంద చేశారు.



## సామాజిక కార్యకర్త పత్తేం శ్రీనివాస్ కు గౌరవ డాక్టరేట్ డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ అవార్డు ప్రధానం

**హర్షం వ్యక్తం చేస్తూ పలువురి అభినందనలు..**

**చిగురుమామిడి అక్టోబర్ 10(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త పత్తేం శ్రీనివాస్‌కు ప్రతిష్టాత్మక గౌరవ డాక్టరేట్ (డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్)దక్కింది.గత 26సంవత్సరాలుగా ఆయన సమాజానికి అందించిన విశిష్ట సేవలను,విద్యార్థుల్లో దాగినటువంటి నైపుణ్యాన్ని వెలికి తీస్తూ,సామాజిక చైతన్య కార్యక్రమాలను గుర్తిస్తూ యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ ఓ ఎక్సలెన్స్ వారు ఈ గౌరవాన్ని ప్రకటించారు.ఈ డాక్టరేట్ (ఆనర్స్) అవార్డును యునైటెడ్ అమెరికన్ విశ్వవిద్యాలయం ఫౌండర్ చైర్మన్ కే వెంకటేశన్,జాయింట్ డైరెక్టర్ గౌని నరసింహ గౌడ్,రాయబారి ప్రపంచ శాంతి సంస్థ అధ్యక్షుడు డా. పర్వీందర్ సింగ్,డాక్టర్ స్వామి పద్మేంద్ర,అభిషేక్ పుష్కర్,కలరత్న డాక్టర్ కందుకూరి విజయమోహన్ తెలంగాణ యూఏ యు డిప్యూటీ డైరెక్టర్,డాక్టర్ వసంతి అజయ్ కుమార్ యూఏయూ ఫ్యాన్స్డ డైరెక్టర్ ప్రెసిడెంట్,డాక్టర్ ఎం రామచంద్రనీ,డా.మదన్, ఏకే దయానంద్,డా.రామకృష్ణ టంగుటూరి కన్వీనర్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ చాంబర్ వాణిజ్యమండలి గార్ల చేతుల మీదిగా గౌరవ డాక్టరు డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ అవార్డు చెన్నైలోని కృష్ణ గానసభ ఆడిటోరియంలో ప్రధానం చేయడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు.చిగురుమామిడి ప్రాంతానికి చెందిన ఒక సామాజిక కార్యకర్త పత్తేం శ్రీనివాస్ అంతర్జాతీయ స్థాయి యూనివర్సిటీ నుంచి ఈ విధమైన గౌరవాన్ని అందుకోవడంపై స్థానికులు ఎంతో హర్షాన్ని వ్యక్తం




చేస్తున్నారు.యూనివర్సిటీ ఫౌండర్ కే వెంకటేశన్ మాట్లాడుతూ ప్రపంచ శ్రేష్ఠత నాయకత్వం,మానవ సహకారాన్ని గుర్తించడం యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ ఓ ఎక్సలెన్స్, సమాజానికి అర్థవంతమైన సేవలు అందించిన విశిష్ట వ్యక్తులకు ఈ గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేయడం జరిగిందన్నారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు,యునైటెడ్ అమెరికన్ విశ్వవిద్యాలయం అందించే అత్యున్నత గౌరవాలలో ఇది ఒకటి.ఎవరి జీవితం,పని,ప్రభావం, విలువలు ప్రపంచంపై శాశ్వతమైన సానుకూల ప్రభావాన్ని చూపుతాయో వారిని ఇది గౌరవిస్తుందని,నిజమైన గొప్పతనాన్ని హోదాలు లేదా పదవులతో కాకుండా,సేవ, నిజాయితీ,నూతన ఆవిష్కరణలు, ఇతరులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లే సామర్థ్యంతో కొలుస్తారని అన్నారు.శ్రేష్ఠతను మూర్తీభవించి,మానవాళికి స్ఫూర్తినిచ్చే అటువంటి వ్యక్తుల పట్ల గౌరవానికి ప్రతీకగా ఈ గౌరవ డాక్టరేట్ నిలుస్తుంది అని యునైటెడ్ అమెరికన్ విశ్వవిద్యాలయం ఫౌండర్,చైర్మన్ డా.కే వెంకటేశన్ తెలిపారు.శ్రీనివాస్ కు ఈ అవార్డు రావడం పట్ల మండల ప్రజలు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందిస్తున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**- కోనరావుపేటలో డ్రంక్ డ్రైవ్ తనిఖీలు**

**కోనరావుపేట(జనంసాక్షి):** కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో ఎస్సై రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు డ్రంక్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులను తనిఖీ చేస్తూ మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, రహదారి భద్రతకు ప్రాధాన్యమివ్వాలని ఎస్సై సూచించారు.




## ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలుస్తున్న బతుకమ్మ పండుగ

**పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ**

**సుల్తానాబాద్, అక్టోబర్ 10(జనంసాక్షి) :** ప్రకృతి ఆరాధనకు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తోందని



ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పూలతో బతుకమ్మలను పేర్చి ప్రకృతిని ఆరాధించడం తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేకతను చాటుతుందన్నారు. బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు ప్రకృతి పట్ల ప్రేమ, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలుసుకొని వాటిని భావితరాలకు అందించాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సందడి చేశారు. పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ సందర్భంగా జెసిబి తో చదును

**సుల్తానాబాద్,అక్టోబర్ 10(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని,6వ వార్డులో, 6వ వార్డు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ యాదవ్ ఆదేశాల మేరకు, పూల బతుకమ్మ వేడుకలు నిర్వహించే ప్రదేశాల్లో పారిశుధ్య పనులు చేపట్టారు.బతుకమ్మ ఆడే ప్రదేశాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బంది సహకారంతో జేసీబీ ద్వారా చెత్తా,చెదారాన్ని తొలగించి చదును చేశారు.ఈ కార్యక్రమంలో ఆరేపల్లి కిరణ్, హేమన్ రాజ్,రాకేష్ తో పాటు మున్సిపల్ సిబ్బంది ఆనంద్ పాల్గొన్నారు.పండుగ వేళ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పరిశుభ్రమైన వాతావరణంలో పూల బతుకమ్మ వేడుకలు నిర్వహించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.



# ఎస్ఐఆర్ పేరుతో ఓటు హక్కును కాలరాస్తే సహించం

○ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

○ రాష్ట్రపతి జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (జనంసాక్షి)** భారత ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్)పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసీ) కామారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఎన్నికల వ్యవస్థలో పారదర్శకతను కాపాడాలని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని కోరుతూ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో ఓటర్ల హక్కులకు భంగం కలిగించే నిర్ణయాలు తీసుకుంటున్నారని నిరసనకారులు ఆరోపించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, యూఎస్పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తరగతి గదులకే పరిమితం కాకుండా సమాజ హితం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కూడా బాధ్యతగా పనిచేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యత, రాజ్యాంగ విలువల గురించి బోధిస్తున్న ఉపాధ్యాయులుగా ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించడం అవసరమని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.




యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆకుల బాబు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘం ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా వ్యవహరించాలని అన్నారు. ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి అన్యాయం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థలో అప్రజాస్వామిక విధానాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తూ వాటిని ఖండిస్తున్నట్లు తెలిపారు.

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతల లింగం మాట్లాడుతూ దేశంలోని పలు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో ఓటర్ల పేర్ల తొలగింపుపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరగాలని కోరారు. ప్రజల ఓటు హక్కుకు ఎలాంటి నష్టం కలగకుండా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని సూచించారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం శాంతియుతంగా నిరసన తెలిపే యువత, ప్రజా సంఘాలపై అణచివేత చర్యలు చేపట్టడం సరికాదని అన్నారు. ప్రజలకు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం కల్పించాలని కోరారు.

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అకడమిక్ సెల్ కన్వీనర్ విజయరామరాజు మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణలో సామాజికంగా వెనుకబడిన వర్గాలు, దళితులు, మైనారిటీల ఓటు హక్కులకు భంగం కలగకుండా ఎన్నికల సంఘం ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి ప్రజల్లో ఎన్నికల వ్యవస్థపై విశ్వాసాన్ని పెంపొందించాలని కోరారు.

**రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలి**

ఎన్నికల సంఘం నిర్ణయాలపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని, ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకతను నిర్ధారించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, భారత రాష్ట్రపతి జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం కలిగించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో యూఎస్పీసీ జిల్లా బాధ్యులు బాబు, రూప్‌సింగ్, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు గంగారం, సీఐటీయూ నాయకుడు చంద్రశేఖర్, మాజీ జడ్పీటీసీ, అంబేద్కర్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కొత్తపల్లి మల్లయ్య, బామ్‌సెఫ్ జిల్లా అధ్యక్షుడు సాయి గౌతమ్, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు బాలయ్య, నారాయణ, ఏసురత్నం, నాంపల్లి, కిషన్, ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు అరుణ్, పీడీఎస్‌యూ నాయకుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సత్యశోధక్ విద్యార్థినులు

**సిరికొండ అక్టోబర్ 10(జనంసాక్షి ):**
రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఎంపికయ్యారు. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలం తొర్లికొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అక్టోబర్ 11, 12 తేదీల్లో నిర్వహించనున్న 11వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-13 మినీ సబ్-జూనియర్ అంతర్‌జిల్లా సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 2026?27 బాలికల విభాగం పోటీల్లో పాల్గొనేందుకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థినులు ఏ. యుగేశ్వరి, ఎం. మేఘన ఎంపికయ్యారు.ఈ నెల 4న తొర్లికొండలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. విద్యార్థినుల ఎంపిక పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య శనివారం విద్యార్థినులను అభినందించి, రాష్ట్రస్థాయి పోటీల్లో ఆత్మవిశ్వాసంతో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. క్రీడల్లో రాణించి జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు అనికేత్, అనిల్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎనిమిదేళ్లుగా ప్రకృతి వ్యవసాయం..

### ఆదర్శంగా పెద్ద గంగారెడ్డి

**సిరికొండ అక్టోబర్ 9(జనం సాక్షి ):**
రాజకీయాల్లో చురుకుగా ఉంటూనే వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పంటలు పండిస్తూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు సిరికొండ మండలం పెద్దవాల్గొట్ గ్రామానికి చెందిన తలకట్ల పెద్ద గంగారెడ్డి. బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన గత ఎనిమిదేళు ్లగా జీవామృతాన్ని వినియోగిస్తూ గో ఆధారిత ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు. గో ప్రేమికుడైన ఆయన ఆవుల పెంపకాన్ని కూడా చేపడుతున్నారు.వరి సాగుకు ముందు జీలుగు, పిల్లిపెసర, పెద్ద జనుము వంటి పచ్చిరొట్ట పంటలను సాగు చేసి నేలలో కలపడం ద్వారా భూసారాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. పచ్చిరొట్ట పంటల వల్ల నేలలో సేంద్రియ పదార్థం పెరగడంతోపాటు, పప్పుజాతి పంటలు నత్రజని లభ్యతకు తోడ్పడతాయి. అనంతరం వరి నాట్లకు ముందు, నాట్లు వేసిన తర్వాత ప్రతి 20 రోజులకు ఒకసారి జీవామృతాన్ని పంటలకు అందిస్తున్నారు. ఆవు పేడ, ఆవు మూత్రం వంటి సహజ వనరులతో తయారు చేసే జీవామృతాన్ని ఉపయోగిస్తూ నేలలో సూక్ష్మజీవుల చురుకుదనాన్ని పెంపొందించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆవుల పెంపకం, పచ్చిరొట్ట పంటల సాగు, జీవామృతం వినియోగాన్ని సమన్వయం చేసుకుంటూ ఎనిమిదేళ్లుగా ప్రకృతి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారు.

పెరుగుతున్న వ్యవసాయ పెట్టుబడుల నేపథ్యంలో ఇలాంటి సహజ సాగు పద్ధతులపై ఇతర రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను గుర్తించి ప్రోత్సహించడంతోపాటు, వారి వ్యవసాయ క్షేత్రాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని రైతులు కోరుతున్నారు. పెద్ద గంగారెడ్డి అనుసరిస్తున్న పద్ధతులను ఇతర రైతులకు పరిచయం చేస్తే ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంపొందించేందుకు దోహదపడుతుందని అభిప్రాయపడుతున్నారు.



## అచ్చంపేట సొసైటీ చైర్మన్, పాలకవర్గానికి

# ఘనంగా వీడ్కోలు!

### రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధిలో పాలకవర్గం సేవలు అభినందనీయం

**నిజాంసాగర్ అక్టోబర్ 10 జనంసాక్షి**
నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ గుమస్తా శ్రీనివాస్‌తో పాటు పాలకవర్గ సభ్యులకు ఘనంగా వీడ్కోలు పలికారు. సొసైటీ అభివృద్ధికి, రైతులకు సేవలందించడంలో పాలకవర్గం అందించిన సహకారాన్ని ఈ సందర్భంగా సొసైటీ సిబ్బంది గుర్తుచేసుకున్నారు.

అచ్చంపేట సొసైటీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సంగమేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో సిబ్బంది పాలకవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా చైర్మన్ నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ గుమస్తా శ్రీనివాస్‌తో పాటు పాలకవర్గ సభ్యులు మర్రి చిన్నరాములు, లంబాడి సక్రుబాయి, బండారి గంగమణి, అబ్బెరబోయిన సాయిలు, విఠల్ గౌడ్, గైనీ సాయవ్వ, భూమయ్య, రాజం సాయిలు, కాశయ్యలను సత్కరించారు.

**సహకార రంగంలో సేవలు చిరస్మరణీయం**

సహకార సంఘాల ద్వారా రైతులకు అవసరమైన సేవలు అందించడం, సంఘం కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లడంలో పాలకవర్గ సభ్యుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పాలకవర్గ సభ్యులు అందించిన సహకారం, సిబ్బందితో సమన్వయంతో పనిచేసిన విధానం సంఘం కార్యకలాపాల్లో ముఖ్యమైనదని కొనియాడారు.అనంతరం సొసైటీ సీఈవో సంగమేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, పాలకవర్గ సభ్యులు అందించిన సేవలను అభినందిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. సన్మాన కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది.ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది రాజేందర్, నర్సింలు, రాహుల్, బాబాసింగ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ మద్యం పట్టివేత

### భారీగా విస్కీ, డిఫెన్స్ మందు బాటిళ్ల స్వాధీనం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 జనం సాక్షి:**
అక్రమ మద్యం మరియు అసాంఘిక కార్యకలాపాల నిరోధక చర్యల్లో భాగంగా నిజామాబాద్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, నిజామాబాద్ వారి ఆదేశానుసారం నష గత్ మూడు రోజులుగా సంయుక్త దాడులు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఇందులో భాగంగా గతరాత్రి నిజామాబాద్ పట్టణం పరిధిలోని న్యాల్కల్ చౌరస్తా మరియు ముబారక్ నగర్ లోని కంకణాల గంగారత్నం మరియు ముడ భాస్కర్ ఇంళ్ల యందు తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో వారి వద్ద నుండి (110) విస్కీ మద్యం మరియు డిఫెన్స్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ మద్యం బాటిళ్లను వీరు విదేశాల నుండి వచ్చిన వారి నుండి మరియు ఇతర మార్గాల ద్వారా డిఫెన్స్ మద్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇక్కడ అవసరమైన వ్యక్తులకు విక్రయించుకుంటున్నట్లు తేలింది.ఈ దాడుల్లో ఎండీ . నజీర్ హుస్సేన్ , బి . గజేందర్ , ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు (ఎన్ఫోర్‌సమెంట్ , నిజామాబాద్) మరియు ఎం . సరిత నిజామాబాద్ సిబ్బంది పాల్గొన్నారు.